3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



ప్రజల నుంచి ఒక్క రూపాయి కూడా పన్ను వసూలు చేయని దేశాలు ఏవో తెలుసా?

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 31 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 334/ పేజీలు : 8 / వెల : రూ.5/-


ఆరు నెలల్లో గుడిసె నుంచి డాబాలోకి..

## 6 నెలల్లో గుడిసె నుంచి డాబాలోకి.. సీఎం చొరవతో ఆనందంలో పేద కుటుంబం

**డాబా ఇల్లు నిర్మించి ఇస్తానని జులైలో పాములు నాయక్‌కు హామీ పత్రం ఇస్తున్న సీఎం చంద్రబాబు**

**తాడేపల్లి :** పూరి గుడిసెలో ఉన్న ఓ కుటుంబాన్ని చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. డాబా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మాట ఇచ్చి ఆరు నెలలు తిరక్కుండానే ఆ కుటుంబాన్ని డాబా ఇంటికి యజమానులను చేశారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాకలో ఈ ఏడాది జులై ఒకటో తేదీన చంద్రబాబు ప్రారంభించారు. ఈ క్రమంలో పూరి గుడిసెలో నివాసం ఉంటున్న బాణావత్ పాములు నాయక్, సీతమ్మ దంపతుల ఇంటికి వెళ్లి పింఛను అందించారు. వారు గుడిసెలో నివాసం ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకుని సీఎం చలించిపోయారు. డాబా కట్టించి ఇస్తానని హామీ ఇచ్చి మంజూరు పత్రాన్నీ అందజేశారు. తాజాగా ప్రభుత్వం డాబా నిర్మించి ఇవ్వడంతో జనవరి మొదటి వారంలో దిగేందుకు గృహప్రవేశానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాములు కుటుంబం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కి రుణపడి ఉంటామని తెలిపింది.

# గోటితో పోయేదాన్ని... గొడ్డలి దాకా తెచ్చుకున్నారు..!!

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్టుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఎట్టకేలకు స్పందించారు.

**అల్లు అర్జున్ కేసుపై పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు**

- అల్లుఅర్జునే కాదు..టీమ్ అయినా సంతాపం తెలపాల్సింది
- బన్నీ స్థానంలో రేవంత్ ఉన్నా అలాగే అరెస్ట్ చేస్తారంటూ పేర్కొన్నారు
- చట్టం ఎవరికీ చుట్టం కాదని.. ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలి
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడు..కిందిస్థాయి నుంచి ఎదిగారు
- సినీ పరిశ్రమ అభివృద్ధికి రేవంత్ రెడ్డి కృషి చేశారు..
- పుష్ప బెనిఫిట్ షోలకు టికెట్ రేట్ పెంచడం.. పరిశ్రమను ప్రోత్సహించడమే
- సంధ్య థియేటర్ దగ్గరకు పుష్ప టూ ప్రీమియర్ షోకు
- ఫ్యామిలీతో వచ్చారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్....
- తమ హీరోని చూసేందుకు అభిమానులు పోటెత్తారు..
- ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయింది
- తొక్కిసలాట ఘటనలో ఏ11గా అల్లు అర్జున్‌పై కేసు నమోదైంది
- ఈకేసులో పోలీసులు అల్లు అర్జున్‌ను పోలీసులు డిసెంబర్ 13న అరెస్టు చేశారు
- నాంపల్లి కోర్టు రెండువారాల రిమాండ్ విధించినా..
- హైకోర్టు బెయిల్ మంజూరుచేయడంతో రిలీజయ్యారు అల్లు అర్జున్..

2లో




**అమరావతి:** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారని వ్యాఖ్యానించారు. "తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడు. కిందిస్థాయి నుంచి ఎదిగారు. వైకాపా విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్‌షోలకు అవకాశమిచ్చారు. టికెట్ ధర పెంపునకూ వెసులుబాటు కల్పించారు. ఆయన సహకారంతోనే సినిమాల కలెక్షన్లు పెరిగాయి. 'సలార్', 'పుష్ప2'వంటి సినిమాలకు భారీ వసూళ్లు వచ్చాయి. 'పుష్ప2' సినిమాకు సీఎం రేవంత్ పూర్తిగా సహకరించారు. టికెట్ రేట్ల పెంపునకు అవకాశం ఇవ్వడం కూడా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే అవుతుంది.



## రన్‌వే చివర కాంక్రీట్ గోడా..: అదే 179 మంది ప్రాణాలు తీసిందా..?

- ఎయిర్‌పోర్టు డిజైనే కారణమని నిపుణులు చెబుతున్నారు
- అది లేకపోతే.. కనీసం మరికొంత మంది ప్రాణాలైనా దక్కేవని చెబుతున్నారు
- ప్రమాద తీవ్రత కూడా ఈ స్థాయిలో ఉండేది కాదు..
- వాస్తవానికి ఈ విమానం రన్‌వేపై అత్యవసరంగా దిగే సమయంలో ల్యాండింగ్ గేర్ పనిచేయలేదు
- ఇది బాడీపైనే బెల్లీ ల్యాండింగ్ చేసింది..
- అప్పటికే ఒక ఇంజిన్‌ను పక్షి ఢీకొనడంతో దానిలో శక్తి కూడా గణనీయంగా తగ్గింది
- దీంతో ల్యాండ్ అయ్యాక నియంత్రణ కోల్పోయి ముందుకు దూసుకెళ్లింది
- రన్‌వే దాటాక.. చివర నిర్మించిన ఓ కాంక్రీట్ గోడను ఢీకొని ఒక్కసారిగా అగ్నిగోళం వలే మండింది
- అక్కడ గోడ లేకపోతే.. కంచెను దాటుకొని విమానం సమీపంలోని పొలాల్లోకి వెళ్లి ఆగేదన్నారు

దక్షిణ కొరియాలో జరిగిన విమాన ప్రమాదంలో 179 మంది ప్రాణాలు కోల్పోవడానికి ఎయిర్‌పోర్టు డిజైనే కారణమని నిపుణులు చెబుతున్నారు. మృతుల సంఖ్యను చాలావరకు తగ్గించవచ్చని పేర్కొంటున్నారు.

దక్షిణ కొరియాలోని ముయాన్ ఎయిర్‌పోర్టులో జరిగిన విమాన ప్రమాదంలో మరో అంశం బయటకు వచ్చింది. రన్‌వే చివర కాంక్రీట్ గోడ నిర్మించడాన్ని నిపుణులు తప్పుపడుతున్నారు. అది లేకపోతే.. కనీసం మరికొంత మంది ప్రాణాలైనా దక్కేవని చెబుతున్నారు. ప్రమాద తీవ్రత కూడా ఈ స్థాయిలో ఉండేది కాదని అంటున్నారు. వాస్తవానికి ఈ విమానం రన్‌వేపై అత్యవసరంగా దిగే సమయంలో ల్యాండింగ్ గేర్ పనిచేయలేదు. దీంతో ఇది బాడీపైనే బెల్లీ ల్యాండింగ్ చేసింది. అప్పటికే ఒక ఇంజిన్‌ను పక్షి ఢీకొనడంతో దానిలో శక్తి కూడా గణనీయంగా తగ్గింది. దీంతో ల్యాండ్ అయ్యాక నియంత్రణ కోల్పోయి ముందుకు దూసుకెళ్లింది. రన్‌వే దాటాక.. చివర నిర్మించిన ఓ కాంక్రీట్ గోడను ..2వ పేజీలో

# మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో... సీఎం రేవంత్‌రెడ్డి భేటీ!

మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఐటీశాఖ మంత్రి మం త్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి బంజారాహిల్స్‌లోని సత్య నాదెళ్ల నివా సానికి చేరుకున్న సీఎం.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

**స్కిల్ యూనివర్సిటీ గురించి ఆయనతో చర్చిస్తున్నట్లు సమాచారం**

- తెలంగాణ రాష్ట్రం మొదటి నుంచీ మైక్రోసాఫ్ట్‌కు సానుకూలంగా ఉంది
- హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ సెంటర్‌లో సుమారు
- 4 వేల ఉద్యోగాలు వచ్చే విధంగా ఇటీవల ఒప్పందాలు జరిగాయి
- దీనికి సంబంధించిన పురోగతిపైనా సత్యనాదెళ్లతో చర్చించే అవకాశం
- రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీలో ప్రధాన భాగస్వామి కావాలి
- ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీల ఏర్పాటు ప్రధాన ఉద్దేశం, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను
- సత్య నాదెళ్లకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించే అవకాశం
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఏఐ సిటీలో
- మైక్రోసాఫ్ట్ కీలక పాత్ర పోషించాలని కోరే అవకాశముంది
- మైక్రోసాఫ్ట్ కీలకంగా వ్యవహరించేలా సత్యనాదెళ్లతో సీఎం మాట్లాడే అవకాశం
- ఐటీ స్టార్టప్‌ల రంగంలో మైక్రోసాఫ్ట్ మద్దతును కూడగట్టే అంశంపై ఆయనతో చర్చ

2లో



**హైదరాబాద్:** మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఐటీశాఖ మంత్రి మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి బంజారాహిల్స్‌లోని సత్య నాదెళ్ల నివాసానికి చేరుకున్న సీఎం.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. స్కిల్ యూనివర్సిటీ గురించి ఆయనతో చర్చిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రం మొదటి నుంచీ మైక్రోసాఫ్ట్‌కు సానుకూలంగా ఉంది. హైద రాబాద్ మైక్రోసాఫ్ట్ సెంటర్‌లో సుమారు 4 వేల ఉద్యో గాలు వచ్చే విధంగా ఇటీవల ఒప్పందాలు జరిగాయి. దీనికి సంబంధించిన పురోగతిపైనా సత్యనాదెళ్లతో చర్చించే అవకాశముంది. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీలో ప్రధాన భాగస్వామి కావాలని ఆయన్ని కోరేందుకే ప్రధానంగా ఈ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీల ఏర్పాటు ప్రధాన ఉద్దేశం, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను సత్య నాదెళ్లకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించే అవకాశముంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ కీలక పాత్ర పోషించాలని కోరే అవకాశముంది. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావి స్తోంది. ఇందులోనూ మైక్రోసాఫ్ట్ కీలకంగా వ్యవహరించేలా సత్యనాదెళ్లతో సీఎం మాట్లాడే

**తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై**

## చంద్రబాబు కీలక నిర్ణయం

- తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చంద్రబాబుతో చర్చ
- వారానికి నాలుగు సిఫార్సు లేఖలు అనుమతించేందుకు చంద్రబాబు అంగీకారం
- వారానికి రెండు బ్రేక్ దర్శనాలు, రెండు రూ.300 దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతి : తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడి..

**అమరావతి:** తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించడంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలను అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సోమవారం సీఎంతో బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చంద్రబాబుతో చర్చించారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలు అనుమతించేందుకు చంద్రబాబు అంగీకరించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. వారానికి రెండు బ్రేక్ దర్శనాలు, రెండు రూ. 300



దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించేందుకు సీఎం అనుమతి ఇచ్చారని బీఆర్ నాయుడు వెల్లడించారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలి

సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు.. 2లో

సూర్య



# గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చుకున్నారు..!!

**(మొదటిపేజి తరువాయి)** అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. చట్టం అందరికీ సమానం. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. భద్రత గురించే వారు ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ కూడా అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. పోనీ, సీట్లో ఆయన కూర్చొన్నాక అయినా, చెప్పి తీసుకెళ్లాల్సింది" "అల్లు అర్జున్ తరఫున ఎవరో ఒకరు బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు. మేమంతా అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. తమ ప్రమేయం లేకుండా తప్పు జరిగి పోయిందని విచారం వ్యక్తం చేయాల్సింది. ఈ విషయంలో ఎక్కడో మానవతా దృక్పథం లోపించింది. అందరూ రేవతి ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి ఉండాల్సింది. పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. తన వల్లే ఒకరు చనిపోయారనే వేదన అర్జున్‌లో



ఉంది" "సినిమా అంటే టీమ్.. అందరి భాగస్వామ్యం. అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చడం కూడా కరెక్ట్‌కాదు. తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి స్పందించారు. కొన్నిసార్లు పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి. చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారు. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు" "సినిమా పరిశ్రమలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలోని వారందరూ కూర్చొని మాట్లాడాలి. రాష్ట్రంలో పాపికొండలు వంటి చక్కటి లొకేషన్లు ఉన్నాయి. విజయనగరం అటవీ ప్రాంతంలోనూ అందమైన ప్రదేశాలున్నాయి. ఈ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు అవసరం. ఇండస్ట్రీలో క్వాలిటీ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్ ఉండాలి. స్టోరీ టెల్లింగ్ స్కూల్స్ రావాలి. అప్పుడే మంచి సినిమాలు సాధ్యం" అని పవన్‌కల్యాణ్ అన్నారు.

## మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

**(మొదటిపేజి తరువాయి)** అవకాశముంది. ఐటీ స్టార్టప్‌ల రంగంలో మైక్రోసాఫ్ట్ మద్దతును కూడగట్టే అంశంపై ఆయనతో చర్చిస్తున్నట్లు సమాచారం.

### రన్‌వే చివర కాంక్రీట్ గోడా..:

## అదే 179 మంది ప్రాణాలు తీసిందా..?

**(మొదటిపేజి తరువాయి)** ఢీకొని ఒక్కసారిగా అగ్నిగోళం వలే మండింది. దీనిపై వైమానిక రంగ నిపుణుడు డేవిడ్ లియర్‌మౌంట్ స్కైన్యూస్‌తో మాట్లాడుతూ.. అక్కడ గోడ లేకపోతే..



కంచెను దాటుకొని విమానం సమీపంలోని పొలాల్లోకి వెళ్లి ఆగేదన్నారు. దాదాపు ప్రతి ఒక్కరి ప్రాణాలు దక్కేవన్నారు. ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వే చిన్నది కావడంవల్ల ప్రమాదం జరిగిందని వచ్చిన వార్తలను అధికారులు ఖండిస్తున్నారు. రన్‌వే 2,800 మీటర్ల పొడవుందని, సీ టైప్ విమానాలు దిగడానికి అనువుగానే ఉందని వివరించారు. చాలా యాంత్రిక, ప్రొసీజరల్ సమస్యలను ఇన్వెస్టిగేషన్ గుర్తించినట్లు ది టైమ్స్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా ఎయిర్ క్రాఫ్ట్ థ్రస్ట్ రివర్సర్స్, ఫ్లాప్స్, స్పీడ్‌బ్రేక్స్ వంటివి పూర్తి స్థాయిలో పనిచేయలేదని చెబుతున్నారు. మరోవైపు ఏవియేషన్ నిపుణుడు జెఫ్రీ థాంప్సన్ మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధంగా లేకుండానే విమానం నేలపైకి దిగడానికి అనుమతించిన ట్లుందన్నారు. పక్షులు ఇంజిన్ ఢీకొన్నా.. అత్యంత అరుదుగా మాత్రమే ఇంత భారీ ప్రమాదాలు చోటు చేసుకొంటాయని చెబుతున్నారు. మరోవైపు విమాన పైలట్‌కు 9,800 గంటల అనుభవం ఉంది. అతడు 2019 నుంచి విధుల్లో ఉన్నాడు.

## మామిడి చెట్టులో అరుదైన దృశ్యం..

**చూసి ఆశ్చర్యపోయిన జనం..**

**దేవుడి మహిమలు అన్ని ఇన్ని కాదు.. అన్ని చోట్లా దేవుడు ఉంటాడని ఓ నానుడి ఉంది. సరిగ్గా దానికి నిదర్శనంగా ఆంధ్ర ప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లాలో ఓ అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఇంతకీ ఆ వివరాలు ఏంటంటే..**

భగవంతుని గురించి..ఇందుగలడందులేడని సందేహము వలదు అని ప్రహ్లాదుడు తన తండ్రి హిరణ్యకశిపుడికి చెప్పడం.. ఆ సమయంలో తాను అన్నింటా ఉన్నానని తెలియజేస్తూ ఓ స్థంభాన్ని చీల్చుకొని ఉగ్రనరసింహుడు బయటకు రావడం మనం పురాణాల్లో చదువుకున్నాం.. సినిమాల్లోనూ ఆ ఘట్టాన్ని మనకు కళ్లకుగట్టినట్టు చూపించారు. నిజానికి ప్రతి జీవిలోనూ భగ



వంతుడు ఉన్నాడని హిందువులు విశ్వసిస్తారు. ఆ విశ్వాసాన్ని రుజువు చేసే ఎన్నో ఘటనలు ఎక్కడో అక్కడ బయటపడుతూనే ఉన్నాయి. ఇటీవల కొబ్బరి కాయలో వినాయకుడు తొండంతో సహా దర్శనమిచ్చాడని అంతా పూజలు చేశారు. తాజాగా ఓ మామిడి చెట్టులో నరసింహస్వామి రూపం ఏర్పడటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రకృతిలో ఎన్నో వింతలు విశేషాలు చోటు చేసుకుంటాయి. అవి దేవుని మహిమలుగా ప్రజలు చెప్పుకుంటారు. విశ్వసిస్తారు. అటువంటి వింత సంఘటనే పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం బొండాడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మందపాటి వెంకటేశ్వరరావు కుమారుడు రామలింగేశ్వరరావు ఇంటి పెరట్లో ఓ మామిడిచెట్టు ఉంది. ఆ మామిడి చెట్టుకు లక్ష్మీ నరసింహస్వామి రూపం ఏర్పడింది. ఇంటి యజమాని తొలుత యాదృచ్ఛికంగా వచ్చిందేమోనని పట్టించుకోకుండా వదిలేశారు. రోజురోజుకు ఆకారం మరింత స్పష్టంగా కనిపించడంతో కుటుంబ సభ్యులు లక్ష్మి నరసింహస్వామిగా గుర్తించారు. ఆ రూపానికి పూజలు చేయడం మొదలుపెట్టారు. ఆ చెట్టుకు వచ్చిన ఆకారానికి చక్కగా రంగులు దిద్దడంతో ఆ నరసింహస్వామి రూపం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. విషయం గ్రామస్తులకు తెలియడంతో ఈ వింతను చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. వచ్చి మామిడి చెట్టులోని లక్ష్మీనరసింహస్వామి పూజలు చేస్తున్నారు. ఆ లక్ష్మీ నరసింహస్వామి తమను ఇలా కరుణించారని రామలింగేశ్వరరావు కుటుంబం ఆనందం వ్యక్తం చేశారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు

# భారత రత్న ఇవ్వాలి..

## సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

**దేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్.... మాజీ ప్రధాని మన్మోహన్‌తో తెలంగాణకు ఉన్న బంధం ఎప్పటికీ మరిచిపోలేనిదన్నారు**

**ఆయన చేసిన సేవలు గుర్తుండేలా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తాం...భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘన నివాళులు**


**తెలంగాణ అసెంబ్లీ ప్రతేక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు...మాజీ ప్రధాని మన్మోహన్‌కు తెలంగాణ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారు**

**మాజీ ప్రధాని మన్మోహన్‌కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది...కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు తెలపింది**

**అందరికి ఆహార భద్రత చట్టం తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్‌కే దక్కుతుంది... తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి..**

**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అంటూ కొనియాడారు సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ ప్రధాని మన్మోహన్‌తో తెలంగాణకు ఉన్న బంధం ఎప్పటికీ మరిచిపోలేనిదన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తుండేలా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.**

భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘన నివాళులు అర్పించారు.. ఈనెల 26న కన్నుమూసిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది.. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను సభ గుర్తు చేసుకుంది. మన్మోహన్ తీసుకువచ్చిన కొన్ని చట్టాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడంతోపాటు.. నీతి, నిజాయితీ గల నాయకుడు అంటూ ప్రశంసించింది.. తెలంగాణ అసెంబ్లీ ప్రతేక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.. మాజీ ప్రధాని మన్మోహన్‌కు తెలంగాణ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. ఆయనకు సంతాపం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్‌కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు తెలపింది. ఈ సంరద్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అంటూ కొనియాడారు సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ ప్రధాని మన్మోహన్‌తో తెలంగాణకు ఉన్న బంధం ఎప్పటికీ మరిచిపోలేనిదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తుండేలా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. సభ్యుల సూచన మేరకు అవసరమైతే మరో చోటకు మారుస్తామంటూ పేర్కొన్నారు.



ఉపాధి హామీ చట్టం, RTI చట్టం మన్మోహన్ సింగ్ ఘనత అని ప్రశంసించారు. అందరికి ఆధార్ మన్మోహన్ హయాంలోనే మొదలైందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఆయన హయాంలో ఆమోదం పొందిందన్న సీఎం.. తెలంగాణ ప్రజలు మన్మోహన్‌కు రుణపడి ఉంటారని అన్నారు.

**ఆ ఘనత మన్మోహన్‌కే దక్కుతుంది.. భట్టి విక్రమార్క**

అందరికి ఆహార భద్రత చట్టం తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్‌కే దక్కుతుందని డిప్యూటీ సీఎం భట్టి



విక్రమార్క పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలో ఎంతో మార్పు తీసుకువచ్చిందన్న భట్టి.. కరోనా సమయంలో ఉపాధి హామీ గ్రామీణులను ఆదుకుందని అన్నారు. భూమి లేని వారికి అటవీ హక్కుల చట్టం భరోసానిచ్చిందని భట్టి విక్రమార్క తెలిపారు.

## ఛీ..ఛీ.! మీరు అస్సలు మనుషులేనా..

**ఇది చూస్తే జంతువులే బెటర్ అంటారు**

**ఛీ.. ఛీ.. అసలు వీళ్లు మనుషులేనా.. రానురానూ మనుషుల్లో మానవత్వం మంట గలిసిపోతోంది. తాజాగా ఇందుకు నిదర్శనంగా తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో ఓ ఘటన చోటు చేసుకుంది. అది చూస్తే మీరు కూడా మీకంటే జంతువులే బెటర్ అని అంటారు. ఆ స్టోరీ ఏంటంటే**

కొన్ని కొన్ని సంఘటనలు చూస్తే మనుషుల కంటే జంతువులే చాలా బెటర్ అని అనిపిస్తుంది. రానురానూ మనుషుల్లో మానవత్వం పూర్తిగా మంటగలిసిపోతుంది. కొందరు అయితే జాలి, దయ అనే వాటిని మరిచి, పాశవికంగా వ్యవహరిస్తున్నారు. అందరూ అసహ్యించుకునే విధంగా సంగారెడ్డి జిల్లాలో ఓ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సంగారెడ్డి జిల్లా సదాశివపేట



పట్టణంలో దారుణం చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన పసికందును పట్టణ శివారులోని జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌పై వదిలివెళ్లారు గుర్తుతెలియని వ్యక్తులు. అభం శుభం తెలియని ఆ పసికందు అరుపులు విని పోలీసులకు సమాచారం ఇచ్చారు అక్కడ ఉన్న కొంతమంది స్థానికులు. రోజులు కూడా నిండని పసికందును ఇలా నడిరోడ్డుపై వదిలి వెళ్లిన దుర్మార్గులకు కఠినమైన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు స్థానికులు. మరోవైపు నవ మాసాలు మోసి జన్మనిచ్చిన ఆ పసికందు తల్లి కూడా దీనికి ఎలా ఒప్పుకుందని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు చూసినప్పుడు మనుషుల కంటే, జంతువులే బెటర్ అని అనిపిస్తోంది.

# ఆకాశంలో అద్భుతం..

**మీరేప్పుడూ చూడని అరుదైన 'బ్లాక్ మూన్' ఇప్పుడు మిస్సైతే తిరిగి ఎప్పటికో..**

**ఈరోజు ఆకాశంలో అరుదైన చంద్రుడు కనిపించబోతున్నాడు. ఎన్నడూ చూడని, వినని చంద్రుడు ఈరోజు నల్లటి రూపంలో ఆవిర్భవించనున్నాడు. ఈ చంద్రుడు కనిపించడు, కానీ అది అక్కడ ఉంటుంది. ప్రజలు దాని ఉనికిని గుర్తిస్తారు. ఆ అరుదైన విషయం ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం?**

2024 సంవత్సరం ముగియడానికి ఇంకా ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉంది. డిసెంబర్ 30వ తేదీ రాత్రి ఆకాశంలో అరుదైన దృశ్యం కనిపించనుంది. అవును, ఈ రాత్రి అంతరిక్ష ప్రపంచంలో అపూర్వమైన ఖగోళ ఘట్టం జరగనుంది. ప్రతి సంవత్సరం ప్రజలు నీలి చంద్రుడు,



పౌర్ణమి, సూపర్ మూన్, సూర్యగ్రహణం, ఉల్కలు, రంగురంగుల లైట్లు, గ్రహాలు మొదలైన వాటిని చూశారు. కానీ, ఈ రోజు డిసెంబర్ 30 న సోమవతి అమావాస్య రాత్రిని చూస్తారు . ఇది ఈ నెలలో రెండవ అమావాస్య అవుతుంది. ఎందుకంటే అంతకుముందు డిసెంబర్ 15 న ప్రపంచం చల్లని చంద్రుడిని చూసింది. ఈ రాత్రి నల్లని చంద్రుడు ఉదయించినప్పుడు, ఆకాశం పూర్తి నల్లగా మారుతుంది. నక్షత్రాలు, గ్రహాలను చూడటానికి ఈ రాత్రి చాలా ప్రత్యేకంగా ఉంటుంది. తక్కువ కాంతి కారణంగా, నక్షత్రరాశులు, గ్రహాల వీక్షణ ఖగోళ శాస్త్ర ప్రియులకు మరింత అద్భుతంగా మారుతుంది. ఈ సంఘటన ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖగోళ శాస్త్ర ప్రియులను ఆశ్చర్యపరిచేదిగా కనిపిస్తుంది. బ్లాక్ మూన్ అంటే ఏమిటి? బ్లాక్ మూన్ అంటే చంద్రుని రంగు నల్లగా మారుతుందని కాదు, ఒక నెలలో రెండవ అమావాస్య సంభవించినప్పుడు.. బ్లాక్ మూన్ అనేది ఏర్పడుతుంది. అది ఒక అరుదైన ఖగోళ దృగ్విషయం. ఇది పౌర్ణమితో వచ్చే బ్లూ మూన్ ఈవెంట్‌ను పోలి ఉంటుంది. అయితే చంద్రుడు భూమి నుండి కనిపించడు. ఇది సూర్యునికి ఎదురుగా ఉండటం వలన, దానిపై కాంతి పడదు. కాబట్టి, ఇది జరుగుతుంది. ఖగోళ శాస్త్రంలో ఇది అధికారిక పదం కానప్పటికీ, ఖగోళ శాస్త్ర ప్రేమికులు దీనిని ప్రత్యేకంగా భావిస్తారు

### ప్రజల నుంచి ఒక్క రూపాయి కూడా

## పన్ను వసూలు చేయని దేశాలు ఏవో తెలుసా?

**దేశాలకు ఎక్కువ ఆదాయం వచ్చేది ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచి. వివిధ పన్నుల ద్వారా వచ్చే డబ్బు ప్రభుత్వాలకు భారీగా ఆదాయం సమకూరుతుంది. అయితే కొన్ని దేశాల్లో మాత్రం ఎలాంటి ట్యాక్స్ ఉండదు. ఎలాంటి ఆదాయాలపై కూడా అక్కడి ప్రభుత్వాలకు ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదు..**

పన్ను చెల్లించాల్సిన అవసరం లేని దేశాలు ప్రపంచంలో చాలా ఉన్నాయి. అంటే మీరు సంపాదించిన ప్రతిదానిపై మీ ప్రభుత్వం పన్ను విధించదు. కార్పొరేట్ కంపెనీలు కూడా ఈ దేశాల్లో పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రజలు పన్నులు కట్టకపోతే దేశం ఎలా నడుస్తుందన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. ఈ దేశాల గురించి, వాటి ఆర్థిక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం. పన్ను చెల్లించాల్సిన అవసరం లేని దేశాలు ప్రపంచంలో చాలా ఉన్నాయి. అంటే మీరు సంపాదించిన ప్రతిదానిపై మీ ప్రభుత్వం పన్ను విధించదు. కార్పొరేట్ కంపెనీలు కూడా ఈ దేశాల్లో పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రజలు పన్నులు కట్టకపోతే దేశం ఎలా నడుస్తుందన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. ఈ దేశాల గురించి, వాటి ఆర్థిక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం. మీడియా నివేదికల ప్రకారం.. ఈ దేశాలు ఆదాయం కోసం పర్యాటకానికి భారీగా మద్దతు ఇస్తున్నాయి. ఈ దేశాల నుండి పర్యాటకులు తిరిగి వచ్చినప్పుడు, వారికి రిటర్న్ ట్యాక్స్ కూడా వసూలు చేస్తారు. మీడియా నివేదికల ప్రకారం.. ఈ దేశాలు ఆదాయం కోసం పర్యాటకానికి భారీగా మద్దతు ఇస్తున్నాయి. ఈ దేశాల నుండి పర్యాటకులు తిరిగి వచ్చినప్పుడు, వారికి రిటర్న్ ట్యాక్స్ కూడా వసూలు చేస్తారు. 2024 సంవత్సరానికి సంబంధించి టాప్ ట్యాక్స్ ఫ్రీ దేశాల జాబితా విడుదలైంది. ఈ దేశాల్లోని ప్రజలు దాదాపు తమ కష్టార్జిత డబ్బును ఉంచుకుని పన్ను రహిత జీవితాన్ని గడపవచ్చని అందులో పేర్కొన్నారు. 2024 సంవత్సరానికి సంబంధించి టాప్ ట్యాక్స్ ఫ్రీ దేశాల జాబితా విడుదలైంది. ఈ దేశాల్లోని ప్రజలు దాదాపు తమ కష్టార్జిత డబ్బును ఉంచుకుని పన్ను రహిత జీవితాన్ని గడపవచ్చని అందులో పేర్కొన్నారు. నివేదికల ప్రకారం.. ఈ 9 దేశాల్లో మీ ఆదాయాలపై పన్ను విధించరు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహమాస్, ఖతార్, వనాటు, బహ్రెయిన్, సోమాలియా, బ్రూనై, బహ్రెయిన్ ఈ జాబితాలో పేర్లు ఉన్నాయి. పన్ను విధింపు నిర్ణయం చాలా కష్టం. ప్రభుత్వాలు తమ ఆర్థిక అవసరాలు, ఆర్థిక సిద్ధాంతాల ఆధారంగా ఈ వ్యవస్థను అమలు చేస్తాయి. నివేదికల ప్రకారం.. ఈ 9 దేశాల్లో మీ ఆదాయాలపై పన్ను విధించరు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహమాస్, ఖతార్, వనాటు, బహ్రెయిన్, సోమాలియా, బ్రూనై, బహ్రెయిన్ ఈ జాబితాలో పేర్లు ఉన్నాయి. పన్ను విధింపు నిర్ణయం చాలా కష్టం. ప్రభుత్వాలు తమ ఆర్థిక అవసరాలు, ఆర్థిక సిద్ధాంతాల ఆధారంగా ఈ వ్యవస్థను అమలు చేస్తాయి. పెద్ద చమురు నిల్వలు ఉన్న దేశాలు తమ పౌరులపై నేరుగా పన్ను విధించకుండా ఉండగలవు. ఈ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను నిలబెట్టుకోవడానికి చమురు, గ్యాస్ ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయాలపై ఆధారపడి ఉండవచ్చు. పెద్ద చమురు నిల్వలు ఉన్న దేశాలు తమ పౌరులపై నేరుగా పన్ను విధించకుండా ఉండగలవు. ఈ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను నిలబెట్టుకోవడానికి చమురు, గ్యాస్ ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయాలపై ఆధారపడి ఉండవచ్చు.

## మన్ కీ బాత్ లో ప్రధాని నరేంద్ర మోడీ తెలుగు సినీ దిగ్గజం

# అక్కినేని నాగేశ్వరరావు పేరు ప్రస్తావన

**నెల్లూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** నెల్లూరు రూరల్ ,సోమశేఖరపురం లోని బిజేపి కార్యకర్త ఇంట్లో 117 వ ఎపిసోడ్ 'మన్ కి బాత్' కార్యక్రమం నిర్వహించడం



జరిగింది.బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆదివారం మన్ కీ బాత్ లో ప్రసంగించిన విషయాలను మీడియాకి తెలిపారు.భారతీయ చలన చిత్ర రంగానికి అక్కినేని నాగేశ్వరరావు చేసిన సేవలను గుర్తుచేసి ఆయనకు మోడీ ఘనంగా నివాళి అర్పించారన్నారు,2015 నుంచి 2023 మధ్య దేశంలో మలేరియా కేసులు 80% తగ్గాయని మోడి వెల్లడించారు.ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా క్యాన్సర్ రోగులలో 90% పైగా ప్రజలు ప్రయోజనం పొందారని మోడి తెలిపారన్నారు. భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రజలందరూ కాన్స్టిట్యూషన్ 75.%షేవ% వెబ్సైట్‌ను సందర్శించి రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని మోడి సూచించారన్నారు.2025లో జరిగే మహా కుంభమేళాకు ఎయ్ఐ చాట్‌బాట్లు, డిజిటల్ నావిగేషన్ వంటి సాంకేతికతను ఉపయోగించుకుని భక్తులకు మరింత సౌలభ్యం కల్పించనున్నట్లు వివరించారన్నారు. ప్రపంచ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా భారతదేశంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇది భారత మీడియా రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేందుకు దోహదపడుతుందని మోడి తెలిపారన్నారు.ఒకప్పుడు మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్న బస్తర్ ప్రాంతంలో ఒలింపిక్స్ నిర్వహించడం దేశం యొక్క సామాజిక-ఆర్థిక పురోగతికి ప్రతీక అని వివరించారు.ఈజిప్ట్‌లో 23,000 మంది విద్యార్థులు భారతీయ సంప్రదాయాలను ప్రతిబింబించే చిత్రాల పోటీలో పాల్గొన్నందుకు మోడీ హర్షం వ్యక్తం చేశారు,భారత రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో పరాగ్వేలో ఉచిత ఆయుర్వేద సేవలు అందించబడుతున్నాయని, ఇది స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా మారిందని వెల్లడించారు,ప్రజల సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, భారత సంపదను కాపాడుతూ ఆధునికతను ఆలింగనం చేసుకోవడం ద్వారా భారతదేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మోడి పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు గంట విజయశ్రీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చిలకల ప్రవీణారెడ్డి మండల ఉపాధ్యక్షులు అవినాష్ మండల ప్రధాన కార్యదర్శి ముసునూరు సుబ్బారావు మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మాల ధరించిన స్వాములకు...

# అన్నదానం చేసిన కమిటీ సభ్యులు

**పామిడి డిసెంబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి మాల ధరించిన స్వాములు అందరికీ పట్టణంలో పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి షిరిడి సాయిబాబా దేవాలయము



నందు మాల ధరించిన స్వాములకు అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానాలలో కెల్లా అన్నదానం మేము ప్రతి సంవత్సరం అన్నదానం చేయాలని దృఢ సంకల్పంతో అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మొదలుపెట్టి రెండవ సంవత్సరం చేస్తున్నాం ఎందుకంటే భక్తాదులు చాలామంది సహాయాలతో అన్నదానం ఏర్పాటు చేస్తున్నాం కొంతమంది చేయడం వల్ల ఎంతోమంది కుటుంబాలు బాగుపడడమే గాక అందరి జీవితాలు వెలుగు నింపాలంటే ఎన్ని డబ్బులు ఉన్నా దానం చేయకుండా ఉండటం వారి జన్మ అన్నం పరబ్రహ్మ స్వరూపం కనుక మేము ప్రతి సంవత్సరం జనవరి 14వ తారీకు వరకు అన్నదానం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో, ఉప్పర రామాంజనేయులు, కత్రిమల సుబ్బు, పోతులూరి ఆచారి, కృష్ణ, చంద్ర ఆచారి,వడ్డే నవీన్, చంద్రశేఖర్, కంబిరెడ్డి కార్తీక్, విజయ్, హరి, గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

**తాళ్లపూడి డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) 2025 నూతన సంవత్సర డైరీ ఆదివారం సాయంత్రం కొవ్వూరు శాసన సభ్యులు




ముప్పిడి వెంకటేశ్వరరావుచే ఆవిష్కరింపజేసినట్లు తూర్పు గోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు కొవ్వూరులో ఎం ఎల్ ఏ కార్యాలయం నందు డైరీ ఆవిష్కరణ నిర్వహించ బడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎపిటీఎఫ్ తో తనకున్న అనుబంధం గుర్తుచేసుకున్నారు విద్యా ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని కోరారు జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు మాట్లాడుతూ ఉద్యమ లోకం నుండి వచ్చిన గౌరవ శాసన సభ్యులు ఎపిటీఎఫ్ పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండడం ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం అన్నారు డైరీలో సమాచారం అంతా ఉంటుందని ఈ డైరీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, అధికారులకు, శాసన సభ్యులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. డైరీ ఆవిష్కరణలో దుర్గారావుతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు అనిత జ్యోతి, జిల్లా కార్యదర్శి రాజ శేఖర్ సనపల, తాళ్లపూడి అధ్యక్ష, ఉపాధ్యక్షులు రఘువీర శాస్త్రి, రాజారత్నం, కొవ్వూరు పట్టణ ప్రధాన కార్యదర్శి వీరాస్వామి, కొవ్వూరు రూరల్ అధ్యక్షులు సూర్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ సలీం, గొల్లపల్లి కృష్ణ, కొవ్వూరు రూరల్ గౌరవ అధ్యక్షులు జానీ మాష్టర్ తదితరులు ఉన్నారు .

## రేషన్ లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి

**గోరంట్ల డిసెంబర్ 30 సూర్య న్యూస్** ప్రతి తెల్ల రేషన్ కార్డుకు రేషన్ షాప్ డీలర్లు రేషన్ సరుకులు అందించాలని పౌరసరఫరాల అధికారి శ్రీధర్ రావు సూచించారు, స్థానిక



తహసిల్దార్ కార్యాలయంలో 2025 జనవరి మాసంకు సం బంధించి నిత్యవసర సరుకులు పంపిణీ పై మండలంలోని ఎండియు ఆపరేటర్లు, డీలర్లు సమన్వయంతో పనిచేసి అంద రికీ రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా ఎలాంటి ఫిర్యాదులు రానివ్వకుండా పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో రేషన్ డీలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నెరవేర్చిన గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్

## గ్రామంలో నీటి సమస్య పరిష్కరించిన సర్పంచి ఇస్మాయిల్...అభివృద్ధి పనుల కోసమే పోటీ చేసి గెలిచా..

**పెద్ద కడుబూర్ డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కల్లుకుంట గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా



ఉండడంతో గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు సర్పంచ్ గా పోటీచేసి గెలుపొందారు .అయితే ఆయనకు అభివృద్ధి కోసం పంచాయతీలో నిధులు లేకున్నా కూడా సొంత నిధులతో డ్రైనేజ్ సమస్య అయితే, గత ప్రభుత్వంలో సర్పంచులు పోటీ చేసి గెలిచి డ్రైనేజ్ ఎక్కడికి అక్కడ నిండిపోవడంతో గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్ సొంత నిధులతో పనులు ప్రారంభించారంటూ అట్లాగే నీటి సమస్య అయితే గ్రామంలో ఊరు చివర బోర్లు నీటి తాగాల్సిన పరిస్థితి ఉందని గ్రామ ప్రజలు సర్పంచ్ కి పోటీ చేసిన తర్వాత గెలుపొంది ఎప్పటికప్పుడు పూర్తి చేశాడని గ్రామంలో ఎన్నడు చేయలేని విధంగా గ్రామ సర్పంచ్ 100% గ్రామ అభివృద్ధి ముందుకు తీసుకెళ్లాడంటూ గ్రామ ప్రజలు తెలపడం జరిగింది .గత ప్రభుత్వంలో ఉన్న సర్పంచులు చాలామంది పోటీచేసి గెలుపొందారే తప్ప ఎటువంటి పని పూర్తి చేయలేదని, గ్రామంలో సమస్యలంతా మూతపడ్డాయ గాని ప్రజా సమస్యలు ఎన్నడు కూడా పరిష్కరించలేదని గ్రామ నివాసులు తెలిపారు . అంతేకాకుండా ఇలాంటి సర్పంచ్ రాబోయే రోజుల్లో కూడా



సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇంకా ఎన్నడు లేని విధంగా చాలా అభివృద్ధి చేసి చూపుతాడంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే రీతిగా అభివృద్ధి చేస్తాడంటూ గ్రామ ఎస్సీ



కాలనీవాసులు కోరడం జరిగింది. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ తరపునుంచి ఇటువంటి నిధులు ఇవ్వలేకున్నా కూడా గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని పట్టుదల గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్ కే ఉందని గ్రామ నివాసులు మాట్లాడుకొనడం జరిగింది. ఎస్సీ కాలనీ నీటి సరఫరా కోసం ఎటువంటి



పంచాయతీ తీర్మానం లేకున్నా సర్పంచ్ గా ఎన్నికైన రోజు ఇచ్చిన మాట నెరవేర్చాలన్న పట్టుదలతో సమస్యల అన్నిటిని నెరవేర్చడని ఎస్సీ గ్రామ నివాసులు ఆయనకు కృతజ్ఞతలు



తెలిపారు.రాబోయే రోజుల్లో మళ్లీ సర్పంచ్ ఎలక్షన్ గా మీరు పోటీ చేస్తే కచ్చితంగా గెలిపించుకుంటామని కూడా సర్పంచ్ ఇస్మాయిల్ కు ఎస్సీ కాలనీవాసులు భరోసా ఇచ్చారు.

## దామర ఒడ్డు అయ్యప్ప స్వామి

# ఆలయ ఉండి లెక్కింపు



**గోరంట్ల డిసెంబర్ 30 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల దామర ఒడ్డు అయ్యప్ప స్వామి ఆలయ ఉండి డబ్బులను సోమవారం లెక్కచేయడం జరిగినది. ఈ సంవత్సరానికి గాను అయ్యప్ప స్వామి ఆలయంలోనీ ఉండి డబ్బులు 1 లక్ష 20వేల రూపాయలు అలాగే దాతల సహాయం రూపంలో 7 లక్షల రూపాయలు మొత్తం 8 లక్షల20 వేల రూపాయలు ఈ ఏడాది మొత్తం అయ్యప్ప స్వామి ఆలయానికి ఆదాయం చేకూరిందని అలాగే నిత్యాన్నదానం ఆలయ ఖర్చులకు గాను 4 లక్షల రూపాయలు ఖర్చు జరిగినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ యొక్క ఉండి లెక్కింపు జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు, మాల దీక్ష దారులు తదితరులు పాల్గొన్నారు.

## సేద్యం చిత్రానికి ఉత్తమ అవార్డు

**గోరంట్ల డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** బెంగళూరు మహానగరంలో ఆదివారం జరిగిన ఇంటర్నేషనల్ పనోరమ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ బెంగళూరు లో ఉత్తమ చిత్రాంగా సేద్యం





చిత్రం అవార్డు దక్కించుకుంది.ఈ అవార్డ్ ను ప్రొడ్యూసర్ జి ఎం సురేష్ మరియు చంద్రకాంత్ పసుపులేటి అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని జి ఎం ఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ యూట్యూబ్ ఛానల్ నందు ఆదరిస్తున్న ప్రేక్షకులకు అలాగే చిత్ర యూనిట్ అందరికీ ప్రొడ్యూసర్ జిఎం సురేష్ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శిల్ప శ్రీనివాస్,నిర్మాత మరియు డిస్ట్రిబ్యూటర్, గిరిధర్ గౌడ, డైరెక్టర్ డిస్ట్రిబ్యూటర్ నటి హరిణి, ఇండియా ఫ్యాషన్ పాజంట్ అవార్డ్ విన్నర్ శ్రీ మాధవి, పాల్గొన్నారు.

## బీబీనగర్ బిజెపి మండల అధ్యక్షుడిగా

# గుంజి శ్రీనివాసులు

**నెల్లూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** బీవినగర్ మండల బిజెపి కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ వెంపులూరిభాస్కర్ గౌడ్ మరియు మండల ఆర్ వో మారు బోయినశ్రీనివాసులు గార్లు





మండల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించి, నక్కా సత్యనారాయణ ఏటూరి ఏడుకొండలు మామిడి వంశీ మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో గుంజి శ్రీనివాసుల్ని ఏకగ్రీవంగా బీవినగర్ మండలం (20,21, 22,23,24, డివిజన్ల) అధ్యక్షునిగా ఎందుకు చేయడం జరిగినది పై కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి యర్రబోలు రాజేష, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్, సీనియర్ బిజెపి నాయకులు గెట్టి బోయిన పెద్ద రోశయ్య, బి శివ లక్ష్మమ్మ, దేవి రెడ్డి హరిచంద్ర రెడ్డి మరియు ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా వెంకటరమణ బత్తల మల్లికార్జున భవన నిర్మాణకార్మిక సంఘం కన్వీనర్ గడ్డమడుగు రమేష్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న ను దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ సతీమణి

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 30 సూర్య న్యూస్** శ్రీశైలం శ్రీమల్లికార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సతీమణి సుధాదేవ్ వర్మ సోమవారం దర్శించుకున్నారు.



ముందుగా గవర్నర్ సతీ మణి కి శ్రీశైలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఆలయ మర్యాదలతో వేద పండితులు, అర్చక స్వాములతో ఘన స్వాగతం పలికారు. అలాగే ఆలయ ప్రాంగణంలో సందర్శించిన అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనము చేయగా ఆలయ ఈవో స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని గవర్నర్ సతీమణికి అందజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# అమితాషా వెంటనే రాజీనామా చేయాలి

**ఆదోని డిసెంబర్ 30సూర్య న్యూస్** పట్నంలోని శ్రీనివాస భవన్ నందు అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఇటీవల జరిగిన భారత పార్లమెంటులో కేంద్ర మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. దేశంలో భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల ఉన్న గౌరవాన్ని కించపరిచే విధంగా అమిత్ షా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది.ఈ సందర్భంగా అమిషాను వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్ )న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి జి వెంకప్ప పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మనీ , మహదేవమ్మ,పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ , కే మల్లికార్జున,రవి,అప్సర్,మరియు ఐ ఎఫ్ టి యునాయకులు కుమారు, నారాయణ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 31 డిసెంబర్, 2024

## ప్రజా వినతులను నాణ్యతతో
# పరిష్కరించండి

### సంతృప్తి చెందే స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం
### పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 199 ఫిర్యాదులు
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాముఖ్యత నిచ్చి ఫిర్యాదు దారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.






రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందే స్థాయిలో ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి స్వీకరించిన 18 దరఖాస్తులను పరిష్కరించాలని... ఇందులో మూడు దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని, వీటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ సేవా సర్వీసులను కూడా క్లియర్ చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కూడా అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుల స్వీకరణకు ముందు జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కార్యకలాపాలకు సంబంధించిన దస్త్రాలన్నీ ఈ – ఆఫీస్ ద్వారా సిగ్నేచర్ లేకుండా వస్తున్నాయని, ఈ – ఫైలింగ్ విధానంపై పూర్తిస్థాయి అవగాహన పొంది ప్రతి ఫైలు ఈ–ఆఫీస్ ద్వారానే రావాలన్నారు. రోజువారీ పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి అదేరోజు సాయంత్రంలోగా ప్రతికూల వార్తకు సంబంధించిన రీజయిన్డెడర్ పంపాలన్నారు. జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి పారిశుధ్యం, ఇతర మౌలిక వసతులపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా కింద ఈనెల 31 వ తారీఖునే పెన్షన్లు పంపిణీ చేసేందుకు ముందుగానే నగదును డ్రా చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెల మొత్తం పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. 14 మండలాలలోని 48 చెంచుగూడెంలలో ఆధార్ లేక అనేక సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోతున్నారని ఆధార్ లేని గిరిజనులకు నోటరీ లేకుండా జనన ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, తాసిల్దారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అపార్ ఐడి జనరేషన్ కొరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా జనన ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి నిర్దేశించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు...** 1) నంద్యాల పట్టణానికి చెందిన వెంకటరమణ బొమ్మలసత్రంలోని నందిపైప్స్ నందు తాను 1999 వ సంవత్సరం నుండి 2022 వ సంవత్సరం వరకు పని చేసానని... ఏ కారణం లేకుండా నన్ను విధుల నుండి తొలగించారని, నాకు 5 నెలల జీతం, పిఎఫ్ మొత్తాలు ఇంత వరకు రాలేదని సంబంధిత బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2)శిరివెళ్ళ మండలం కామినేనిపల్లెలో ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన పార్కింగ్ ప్రదేశంలో కొందరు అక్రమంగా రేకుల షెడ్డు నిర్మించుకుని రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ షెడ్లను తొలగంచాలని కామినేనిపల్లే వాసులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 3) ఆళ్లగడ్డ మండలం ఆర్.క్రిష్టాపురం గ్రామంలో దాదాపు 700 రేషన్ కార్డుదారులు ఉన్నారని వినియోగదారుల సౌకర్యార్థం మరో రేషన్ షాపు ఇవ్వవలసినదిగా కోరుతూ ఆర్.క్రిష్టాపురం గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 199 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు న్యాయవాదులు
# విధులు బహిష్కరణ

**గుంతకల్లు డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** జిల్లాలో అన్ని బార్ అసోసియేషన్ల న్యాయవాదులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బివి శేషాద్రి అనుమానస్పద మృతి పట్ల



నిరసన వ్యక్తం చేస్తూ విధులు బహిష్కరిస్తున్న సందర్భంగా అనంతపురం నందు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో, సీఐ శాంతి లాల్ చాంబర్లో సీనియర్ న్యాయవాది బివి. శేషాద్రి పిలిపించి బివి శేషాద్రి అనుమానస్పదంగా మరణించడం పట్లన్యాయవాదులు ఈరోజు రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా, న్యాయవాదులు గుంతకల్లు కోర్టు నందువిధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా , సదరు సీఐని సస్పెండ్ చేయాలని, దీనిపై పూర్తిగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిశారు. న్యాయవాదుల ప్రొటెక్ట్ యాక్ట్ తీసుకురావాలని, న్యాయవాదులకు భద్రత లేకుండా పోయిందని, ఈ సందర్భంగా న్యాయవాదులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు కోర్టు న్యాయవాదులు బిఎస్ కృష్ణారెడ్డి,భాస్కర్ గౌడ్, వి.నాగరాజు, లక్ష్మన్న,ఆర్ బడే సాబ్, సత్యనారాయణ, గురు ప్రసాద్, జె సురేష్ కుమార్, శివరావు, చెన్నకేశవులు, హేమాద్రి,వెంకట్ నాయుడు,పత్తికొండ నాగరాజు, ఈదురు వలి, మద్దికేర వెంకటేశులు, లక్ష్మీనారాయణ, విద్యాసాగర్, రవీంద్ర కుమార్, తిమ్మప్ప పెంచలపాడు చంద్రశేఖర్, డి సి శేఖర్, తాజుద్దీన్,తలారి సురేష్, జయరాం మస్తాన్వలి జిపి.తిమ్మారెడ్డి, నరసింహారావు శ్యామల, తదితరు న్యాయవాదులు పాల్గొని నినాదాలు చేసి విధులు బహిష్కరించారు.

# నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారికి పోలీసువారి హెచ్చరిక

### పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా పట్టుబడినట్లైతే వారిపై కఠిన చర్యలు ఎస్సై నిరంజన్ రెడ్డి

**పెద్దకడుబూర్ డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలకు సంబంధించిన నూతన సంవత్సర వేడుకలు సెలబ్రేషన్ చేసుకునే ప్రతి ఒక్కరు పోలీస్ వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలని పెద్దకడబుర్ మండల ప్రజలకు ఎస్సై నిరంజన్ రెడ్డి హెచ్చరికలు 30 తారీఖున జారీ చేశారు.మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడపరాదని అదేవిధంగా18 సంవత్సరాలు లోపు పిల్లలకు దివచక్ర వాహనాలు ఇవ్వొద్దని ఎస్ఐ నిరంజన్ రెడ్డి మీడియా మిత్రులతో తెలియజేశారు.మైనర్లు వద్ద ద్విచక్ర వాహనాలు చూసినట్లయితే ఆపి ధ్వచక్ర వాహనాలను పోలీస్ నిబంధన ప్రకారం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందని ఆపై భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అలాగే సైలెన్సర్ పీకేసి భారీ శబ్దం చేసిన దివ్యచక్రం వాహనం సీజ్ చేస్తామని ద్వచక్ర



వాహనదారులకు సోమవారం ఎస్సై నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా న్యూ ఇయర్ తన ఇంటి పరిసరాలలో మాత్రమే కేక్ కటింగ్ చేసుకుని న్యూర్ సెలబ్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు.ఒకవేళ ఎవరైనా రోడ్లపై చూస్తూ పట్టుబడినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతామని హెచ్చరించారు .అర్ధరాత్రి డీజే బాక్సులు పెట్టి విపరీతమైన సౌండ్ బాక్స్ లతో శబ్దాలు చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి డీజే బాక్సులు పోలీస్ స్టేషన్కు తరలించడం జరుగుతుందని అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్ వారు ,బెల్ట్ షాపులు వారు , 9 గంటల వరకు మాత్రమే తెలియజేశారు.నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై నిరంజన్ రెడ్డి తెలియజేశారు.

### ఈఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# పేదలకు దుప్పట్లు పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 30సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు పొదిలి నియోజకవర్గం పొదిలి మండలం మరియు



తుమ్మలగుంట గ్రామము ఎస్సీ కాలనీ నందు ఆదివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. పాస్టర్ కె దానమయ్య తెలియజేసిన సమాచారం మేరకు పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, చలికాలం సందర్భంగా, చలి ఎక్కువగా ఉన్నందువలన నిరుపేదలుగా ఉన్న వారికి వారి ఆర్థిక పరిస్థితుల రీత్యా ఈ సేవా కార్యక్రమాలు చేపడుతూ, అనేక ప్రాంతాల్లో, దేవుని కృపను బట్టి దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా
# జరుపుకుందాం:ఎస్సై రాజు

**జగ్గయ్యపేట డిసెంబర్30 సూర్య న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై రాజు ప్రజలకు విజ్ఞప్తి



చేశారు.అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేవు.అతి వేగంగా,అజాగ్రత్తగా వాహనాలు నడపడంతోబాటు వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ ,మద్యం సేవించి వాహన ములు నడపడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ప్రధాన రహదారులు అయిన చిల్లకల్లు – జగ్గయ్యపేట రోడ్డు, మండల పరిధిలో హైవే రోడ్డు, గ్రామాల్లో సిసి రోడ్లపై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నామని అన్నారు.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.మద్యం సేవించి వాహనములు నడిపినా,ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం చేసినా అతి వేగంతో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంది,సూచనలను పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదాలకు లోను కాకుండా జరుపుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## అథ్లెటిక్స్ విజేతను అభినందించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట డిసెంబర్30 సూర్య న్యూస్ :** ఇటీవల గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 44 వ ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో వత్సవాయి గ్రామానికి చెందిన



కురుగుంట్ల జ్యోతి రెడ్డి రన్నింగ్ 100 మీటర్స్, 200 మీటర్స్, 5 కి మీ వాకింగ్ లో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ ను సాధించింది. ఫిబ్రవరి నెలలో రాజస్థాన్లో జరగనున్న నేషనల్ మీట్ కు సెలెక్ట్ అయింది.ఈ సందర్భంగా జ్యోతి రెడ్డి జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జ్యోతి రెడ్డిని ఎమ్మెల్యే తాతయ్య అభినందించి,మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

## న్యూ ఇయర్ వేడుకలపై
# పోలీసుల ఆంక్షలు

### 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
### న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలి

**శ్రీశైలం డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలు మేరకు కొత్త ఏడాదికి 2025 కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి శ్రీశైలం ప్రజలు



ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను జరుపు కోవడానికి యువత సమా యాత్తమౌతోంది. ఈ సంద ర్భంలో నంద్యాల జిల్లా పరిదిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి అనగా 31-12-2024 న ఈ క్రింది తెలిపిన నిభంద నలను పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా శ్రీశైలం సీఐ ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు. న్యూ ఇయర్ ఈవెంట్స జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి. మరియు సీసీ కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి. నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించాలని మరియు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.,ల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనల తనిఖీ చేపట్టనున్నందున ఆత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు. మేగజైన్స్, హోర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభందించి చేయరాదు.వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు ఆనుమతించబడవు.అవుట్– డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికీ అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు.మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు.వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు.మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు.వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు.డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు.ఆకతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు మరియు డిజిటల్ కెమేరాలు ఉపయోగిస్తున్నాము. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని,నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.పై నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని శ్రీశైలం సిఐ ప్రసాద్ రావు శ్రీశైలం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నంద్యాలలో ఘనంగా నిర్వహించిన...
# టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్







**నంద్యాల టౌన్ డిసెంబర్ 30 సూర్య న్యూస్** కర్నూలు డిస్టిక్ టైక్వాండో ఛాంపియన్షిప్ నంద్యాల పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా తాతి రెడ్డి తులసిరెడ్డి ఏపీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి డిఎం గౌస్ కే బాలకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు తాతి తులసి రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు క్రీడాకారులు ఆడడం ఉంటానని తెలిపారు ఇలాంటి క్రీడల వల్ల దృఢ శక్తి ఆత్మస్పర్యం పెంచుకోగలరని మేధాశక్తిని కూడా పెంచుకొని ఇప్పుడున్న వాతావరణం లో పిల్లలకు ఈ క్రీడా చాలా అవసరం జాతీయ స్థాయిలో పాల్గొని నంద్యాలకు మంచి పేరు తెచ్చాడని సబ్ జూనియర్ క్యాటగిరిలో జీవన్ కుమార్ అనే అబ్బాయికి ప్రైజ్ మనీ కూడా బహుమతిగా ఇచ్చి దీవించడం జరిగింది. జనవరి 30 31 ఫిబ్రవరి 1 వరకు జరిగే ఓపెన్ స్టేట్ మీట్ కాకినాడకు ఇవి సెలక్షన్ అని గౌస్ మాస్టర్ తెలిపారు బాలకృష్ణ రోటరీ క్లబ్ సెక్రటరీ క్రీడాకారులు జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఆడి పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు సీనియర్ ప్లేయర్ వెంకటేశ్వర్లు బిలాల్ భాషా మెహబూబ్ భాష మహమ్మద్ రఫీ నాగన్న స్మాల్ గా జిల్లా స్థాయి నుంచి మూడు క్యాటగిరిలలో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కిషోర్ వికాసం మండల స్థాయి
# శిక్షణ తరగతులు

**చల్లపల్లి డిసెంబర్ 30సూర్య న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయ సభ మందిరంలో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ



శిక్షణా తరగతులు చల్లపల్లి మండల ఈవోపీఆర్డి తోపాటు చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి పి మాధవేంద్రరావు ఐ సి పి యస్ లీగల్ అడ్వైజర్ సైలజ డిసిపి కోఆర్డినేటర్ కిషోర్ సి హెచ్ ఓ సుమతి ఐసిడిఎస్ సూపర్వైజర్స్ జుజ్జువరపు ఇస్రాంతమ్మ చల్లపల్లి సూపర్వైజర్ ఆదిలక్ష్మి లతో పాటు తదితరులు పాల్గొన్నారు ఈ శిక్షణ తరగతుల్లో ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడంతో పాటు లిం గ విక్ష ఆత్మరక్షణ నాణ్యమైన విద్య బాలికల వేధింపులు బాల్య వివాహాలను అరికట్టడం మానవ అక్రమ రవాణా నైపుణ్యం ఉపాధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు అంగన్వాడి కార్యకర్తలు ప్రజలలో అవగాహన తీసుకురావడానికి తమ వంతు కృషి చేయవలసిన అవసరం ఉందని తెలుపుతూ బాల్య వివాహాలను అరికట్టడంలో అంగన్వాడి ఏఎన్ఎం ఆశాలు కీలక పాత్ర పోషించవలసి ఉందన్నారు ఎక్కడైనా మైనర్ బాలికల వివాహం జరుగుతున్న బాలికల పట్ల వివక్షత చూపిస్తున్న వేధింపులకు గురి చేస్తున్న వెంటనే ఐసిడిఎస్ అధికారులకు సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



**జగ్గయ్యపేట డిసెంబర్30 సూర్యన్యూస్ :** జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టి బాబు ఆధ్వర్యంలో చిల్లకల్లులో సోమవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. విజేతలైన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సైన్స్ పట్ల విద్యార్థుల్లో క్రొత్త ఆలోచన,ఆసక్తి కలుగుతాయని, సైన్స్ వలన సామాన్యుల జీవితాలను మేలు కలిగే అంశాలను రూపొందించడం జరుగుతుందని ఎంఈఓ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సైన్స్ కోఆర్డినేటర్ జె సు ధానంద్ ,సైన్సు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గూడూరు మండలం తరకటూరు పంచాయతీ కార్యదర్శి
# చేతివాటంపై చర్య తీసుకోవాలి

### మచిలీపట్నం మీకోసం లో జిల్లా అధికారులకు అందిన ఫిర్యాదు

**మచిలీపట్నం డిసెంబర్ 30సూర్య న్యూస్ :** గూడూరు మండలం తరకటూరు పంచాయతీ కార్యదర్శి తన చేతివాటాన్ని ప్రదర్శించడంతో పంచాయతీ ఖాతాలో జమ కావలసిన



డబ్బులు దారి మళ్లినట్లు సోమవారం మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన మీకోసములో అదే గ్రామానికి చెందిన జక్కా ధర్మారావు నాయుడు అనే వ్యక్తి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ధర్మారావు అందించిన ఫిర్యాదులు పేర్కొన్న విషయాలు క్రింది విధముగా ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి పంచాయతీ పరిధిలో నిర్వహించిన చెరువుల పాటలలో వచ్చిన డబ్బులు పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా చేతివాటాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు. ఇదే కార్యదర్శి గతంలో పనిచేసిన పంచాయతీలో కూడా చేతివాటాన్ని ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నట్లు వారి ఫిర్యాదుల పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్య తీసుకుని తరకటూరు గ్రామపంచాయతీ పరిధిలోని పలు చెరువులకు నిర్వహించిన పాటలలో వచ్చిన నగదు వివరాలు తెలుసుకొని వాటిని పంచాయతీ ఖాతాలో జమ చేసేలా చర్య తీసుకోవాలని ఆయన జిల్లా అధికారులను కోరారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్: శ్రీశైలం సీఐ

**శ్రీశైలం డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** శ్రీశైలంలో చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ జీ. ప్రసాదరావు తెలిపారు. ఒక ఆటోలోని



బ్యాటరీని, 2 టీ స్టాల్లోని సిలిండర్లను దొంగిలించినట్లు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించామన్నారు. శ్రీశైలానికి చెందిన ఇద్దరిని పట్టుకొని, వారి నుంచి సొమ్ము రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. సిబ్బంది గురువయ్య, రాజేంద్ర, రఘునాథుడు, శివ మహేందర్, బాలకృష్ణ, నాన్ నాయక్ ఉన్నారు.

# పీజీఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

### రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబరు 30 సూర్య న్యూస్ :** పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను చూడడంలో జాప్యం చేయకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి సోమవారం వచ్చే అర్జీలే కాకుండా సీఎమ్ఓ నుండి, డిప్యూటీ సిఎం, మంత్రులు తదితర మార్గాల ద్వారా దరఖాస్తులు వస్తున్నాయని, వాటన్నింటినీ ప్రాధాన్యతా వారీగా వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లాగిన్ లో దరఖాస్తులను చూడని అధికారుల గురించి సమీక్షిస్తూ ఎట్ టు వ్యూ (%ఎవ్ శీ జఱవష%) అర్జీలు కృష్ణగిరి తహశీల్దార్ లాగిన్ లో 19, ఓర్వకల్లు తహశీల్దార్ లాగిన్ లో 11, కౌతాళం మండల సర్వేయర్ లాగిన్ లో 10, మున్సిపల్ కమీషనర్, కర్నూలు లాగిన్ లో 8, కర్నూలు అర్బన్ తహశీల్దార్ లాగిన్ లో 6, మండల సర్వేయర్,కృష్ణగిరి లాగిన్ లో 5, జాయింట్ కలెక్టర్ లాగిన్ లో 3, మండల సర్వేయర్, గోనెగండ్ల లాగిన్ లో 3, కార్మిక శాఖ లాగిన్ లో 2, మండల సర్వేయర్ ఓర్వకల్లు లాగిన్ లో 2, మండల సర్వేయర్ తుగ్గలి లాగిన్ లో 2, కర్నూలు తహశీల్దార్ లాగిన్ లో 2 పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే ఓపెన్ చేసి చూసి, త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవిన్యూ సదస్సుల్లో 6875 అర్జీలు రాగా 878 మాత్రమే పరిష్కారం అయ్యాయని, అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్



తహసీల్దార్ లను ఆదేశించారు.. హొళగుంద మండలంలో 222 దరఖాస్తులు రాగా , 10 మాత్రమే పరిష్కారమయ్యాయని, హాలహర్వి మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో కూడా తహశీల్దార్ తెలియని పరిస్థితిలో ఉన్నారని జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. అలాగే పెద్ద కడుబూర్, మద్దికెర, సి.బెళగల్, దేవనకొండ, మంత్రాలయం, పత్తికొండ, కౌతాళం నందవరం, గూడూరు, చిప్పగిరి మండలాల్లో కూడా చాలా తక్కువ శాతం పరిష్కారమయ్యాయని, అర్జీలను చివరి దాకా అలాగే ఉంచుకోకూడదని, ఎప్పటికప్పుడు పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. రీఓపెన్ కేసులకు సంబంధించి పత్తికొండ ఆర్డీఓ లాగిన్ లో 6, ఆర్డీఓ కర్నూలు లాగిన్ లో 5, సబ్ కలెక్టర్ ఆదోని లాగిన్ లో 5, ఈఓపిఆర్డి పంచాయతీ రాజ్ లాగిన్ లో 5, జాయింట్ కలెక్టర్ లాగిన్ లో 3, డీఐజీ లాగిన్ లో 2, పత్తికొండ డిఇ హౌసింగ్ లాగిన్ లో 2 పెండింగ్ ఉన్నాయని, వాటిని సరైన రీతిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. సీఎం గ్రీవెన్స్ కు సంబంధించి కర్నూలు ఆర్డీఓ వద్ద 7, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద



7, పత్తికొండ ఆర్డీఓ వద్ద 5, ఎఓ కలెక్టరేట్, డీఎఫ్ఓ, డిపిఓ, హౌసింగ్, ఐసిడిఎస్, సమగ్ర శిక్ష, డిఆర్డిఎ, బిసి సంక్షేమ శాఖ, మండల సర్వేయర్, హాలహార్వి, జిల్లా ఖజానా శాఖ వద్ద ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్లో ఉన్నాయని, వీటి పరిష్కారాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. %మీవీజు% సర్వే, మిస్సింగ్ సిటిజన్స్, %ూూజూ% సర్వే లాంటి 4,5 అంశాలపై ఎంపిడిఓలతో ప్రతి రోజు పనుల సమీక్ష చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ లకు సంబంధించి ఈకెవైసి ని త్వరితగతిన పూర్తి చెయ్యాలని, మంత్రాలయం, తుగ్గలి మండలాలు వెనుకబడి ఉన్నాయని, డిసెంబరు 31వ తేదిలోపు ఈకెవైసి పూర్తి చెయ్యాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలో బయటపడ్డ అవినీతి

### ఒక లక్ష 13 వేల 140 రికవరీ

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్ 30 సూర్య న్యూస్** మహాత్మా గాంధీగ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024, 25 సంవత్సరంకు గాను, మండలంలో 8 కోట్ల 29 లక్షల





పనులు నిర్వహించగా, వాటిలో 1, లక్ష13 వేల140 రూపాయలు అవినీతి జరిగినట్లు ఉపాధి హామీ డ్వామా పి డి, వెంకటరమణయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక బహిరంగ వేదిక కార్యక్రమాన్ని, ఎంపీడీవో అల్లా బకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ బహిరంగ వేదిక కార్యక్రమానికి విజిలెన్స్ అధికారి లోకేష్, ఏపీడి పద్మావతి, హాజరయ్యారు. గ్రామపంచాయతీ జిపి ల వారిగా పనులను వాటి వివరాలను తెలియజేస్తూ, పనులు జరిగాయా లేదా అనే అంశంపై పిడి వెంకట రమణయ్య తనిఖీ చేసి రికార్డులను బహిరంగ వేదికలోనే పరిశీలించారు. చిప్పగిరి, నగర డోన, గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరు మెరుగుపరచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అన్ని పంచాయతీల నుండి పనులను, వాటికి సంబంధించిన రికార్డుల అమౌంటును పరిశీలించి, రామదుర్గం నుండి 83000 వేలు, ఎక్కువగా రికవరీ కాగా, అతి తక్కువగా కాజీ పురం నుండి 613 రూపాయలను రికవరీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు మాధవ శంకర్, జుబేర్ అహ్మద్, పంచాయతీరాజ్ జేఈ సోమప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు, మారుతి, ఆంజనేయులు , రాంప్రసాద్, అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్లు, రాధాకృష్ణ, రఘు, నాగరాజు, మారుతి, తోపాటు సర్పంచులు దాసరి గోవిందరాజులు, కొండా పురుషోత్తం, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, రైతులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ నగర్ 9వ వార్డులో...
# ఇందిరమ్మ ఇండ్ల సర్వే 100%పూర్తి


### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుట శ్రీనివాస్



**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం 9వ వార్డు ప్రకాష్ నగర్ లో సొంతింటి కల సహకారం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల సర్వేను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గతేడాది డిసెంబర్ నెలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల లిస్టును పరిశీలించేందుకు ఇంటింటికి తిరిగి అర్హుల జాబితాను ఆన్లైన్లో 100% పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుట శ్రీనివాస్ వార్డు ఆఫీసర్ వేముల శ్రీనివాస్,వల్లమల్ల రవి కుమార్,అవుట ధనలక్ష్మి, ప్రవీణ్ కుమార్,వారణాసి విజయ్,మహేష్,వేణు,హరీష్, బాలు నాయక్,పాస్టర్ ఆనంద్,బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల క్యాలెండర్ ఆవిష్కరించిన
# టిడిపి వేంపల్లి మండల పరిశీలకుడు అజుగుట్టు రఘునాథ్ రెడ్డి

**వేంపల్లి డిసెంబర్30 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని వేంపల్లి మండల టిడిపి పరిశీలకుడు అజిగుట్టు రఘునాథరెడ్డి



పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక వేంపల్లి పట్టణంలోని టిడిపి పార్టీ ఆఫీసులో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన క్యాలెండర్‌ను, డైరీ ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు టిడిపి పార్టీ తరపున ఏ సహాయం కావాలన్నా చేస్తానని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల ఆర్థిక బలోపేతం కోసం ఉచిత ఇసుక పాలసీని కూడా ప్రవేశపెట్టమన్నారు. తమ ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అందరూ సంతోషంగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వేంపల్లి మండల టిడిపి కన్వీనర్ సింగారెడ్డి రామ మునిరెడ్డి, టిడిపి మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, భవన నిర్మాణ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, నామ వేమకుమార్, డక్కా రమేష్, దేరంగుల బాబు, షావలి భాస్కర్, గోగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలనా పాటించలేని
# విద్యార్థి బస్సులు

**పత్తికొండ : సూర్యబెల్స్ :** విద్యార్థుల పాఠశాలలు, కళాశాలల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల పవన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో చాలామంది విద్యార్థులు ఆర్టీసీ బస్సులపై ఆధారపడుతున్నారన్నారు.




ఈనేపథ్యంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమయానికి అనుగుణంగా బస్సులు నడవడం లేదన్నారు. ఇందుకు నిదర్శనం ముక్కెళ్ళ, మరెళ్ల, నునూసురళ్ళ, గ్రామాల విద్యార్థులు బస్సుపాసులు తీసుకున్నారన్నారు. వారందరికీ కళాశాలలకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. కొన్ని సందర్భాల్లో బస్సులో ప్రయాణికులు ఎక్కువగా ఉండటంతో డ్రైవర్లు ఆపకుండా వెళ్తున్నారన్నారు. వెంటనే సమయానికి అనుగుణంగా బస్సులు నడపడంతోపాటు ప్రతి బస్సు విద్యార్థుల వద్ద ఆపేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్టీసీ డిపో ఇంచార్జి మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అశోక్, ఏబీవీపీ నాయకులు రాజు, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదేవరపేట గ్రామములో మొదటి స్థానంలో ఉన్న టిడిపి సభ్యత్వాలు

**తాళ్ళపూడి డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం గత 2 నెలలు గా నిర్వహించటం జరుగుతుంది అన్నదేవరపేట లో 6451 ఓట్లు ఉండగా టీడీపీ పార్టీ అధిష్టానం ఓట్ల శాతంలో 33 % చేయించాలని పార్టీని ప్రజల్లో బలోపేతం చెయ్యాలని టీడీపీ పార్టీ నిర్ణయించింది నిన్నటితో 2150 సభ్యత్వాలు అన్నదేవరపేటలో టీడీపీ సభ్యత్వాలు చేయించి తాళ్లపూడి మండలం లో మొదటి స్థానంలో నిలవడం జరిగింది. అంతేకాదు టీడీపీ ఇచ్చిన టార్గెట్ నిన్నటితో పూర్తి చెయ్యటం జరిగింది ఈ సభ్యత్వ నమోదు ఇంతా విజయవంతం అవ్వటానికి సహకరించిన కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్, కూచిపూడి నరేంద్ర, కూచిపూడి శివ, తొండేపు వినోద్, నరుకుర్తి శ్రీను, పేరూరు రమణ, పొలోతూ రాజు, కూచిపూడి జగన్, పల్లే ప్రకాష్, కూచిపూడి తేజ, తోండేపు భరత్, లకంసాని ఆదిత్య, దేశబత్తుల ప్రసాద్, కప్పల ధనలక్ష్మి, కోడమంచిలి జాన్, దుర్గారావు, అయినపూడి విస్సు, తొండేపు రమేష్, కొండే వెంకట్రావు, గుమ్మడి కృష్ణ రాజు, చిరంజీవి, షమ్మి, గంగుల



గన్నమని అమ్మిరాజు, కూచిపూడి విజయ్, ఐనల గోపి, ఐనల శ్రీహరి, రెగడమిల్లి పండు , ఉప్పే శివ, దూర్గరావు,పెనుగొండ బంగారబాబు, తాత శ్రీను, జిటిమోలు సత్తి బాబు, వీరమళ్ళ బంగార్రాజు , ఈశ్వర్ , అర్జున్,భరత్ తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కీలక పాత్ర వహించటం జరిగింది.

సూర్య

మంగళవారం 31 డిసెంబర్, 2024

## కామ్రేడ్ వీరోజు శంకరయ్యకు...

# విప్లవ జోహార్లు

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

**మహబూబాబాద్ డిసెంబర్ 30సూర్య న్యూస్** వెంకట్రాంపురం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు కామ్రేడ్ విరోజు శంకరయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ



ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు. కామ్రేడ్ శంకరయ్య మృతి వార్త తెలిసి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు. మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య. రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బండారి ఐలయ్య. రామచంద్రుల మురళిలు శంకరయ్య భౌతిక కాయం పై ఎర్రజెండాను కప్పి విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో కామ్రేడ్ ఆవు నూరి మధు. గౌని ఐలయ్య. బండారి ఐలయ్య లు మాట్లాడుతూ కామ్రేడ్ శంకరయ్య కామ్రేడ్ దొరన్న నాయకత్వంలో సిపిఐ ఎంఎల్ పార్టీలో చేరి సుదీర్ఘ కాలం పాటు ఈ ప్రాంతంలో జరిగిన అనేకప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడు. అనేక ఓ డిదడుగులను అధిగమించి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుడిగా. విద్యా కమిటీ చైర్మన్ గా సుదీర్ఘ కాలం పాటు విద్యాభివృద్ధి కోసం. గ్రామాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు. గ్రామాలలో వచ్చిన తగాదాలను పరిష్కరించడంలో నిజాయితీగా సిద్ధ శుద్ధితో ఎంతటి వారినైనా ప్రశ్నించేవాడు. తుది శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన శక్తి మేరకు న్యూ డెమోక్రసీ పార్టీలో పనిచేశాడనీ వారు అన్నారు. కామ్రేడ్ శంకరయ్య కి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు రామగిరి బిక్షం,తోకల వెంకన్న, టి వీరభద్రం, కే సారంగపాణి,ఎన్ రాకేష్, దొడ్డి తిరుమలేష్, కొండ సాయమ్మ, బండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి వీఆర్వోలపై కలెక్టర్

# చర్యలు తీసుకోవాలి

**ప్రజాసమస్యల పరిష్కారవేదికలో బాధితుని విన్నపం**

**జగ్గయ్యపేట డిసెంబర్ 30 సూర్య న్యూస్** ప్రభుత్వ భూమిని పర్యవేక్షించకుండా విధులను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిన జగ్గయ్యపేట వీఆర్వోలు రమేష్ మరియు వరలక్ష్మి లపై



కలెక్టర్ విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని మండలంలోని షేర్ మొహమ్మద్ పేటకు చెందిన అన్నెపాగ శ్రీనివాసరావు సోమవారం చిల్లకల్లులో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చారు. జగ్గయ్యపేట మండలం త్రిపురవరం గ్రామంలోని ఉన్న ప్రభుత్వ భూమి (సర్వే నెంబరు 104)జగ్గయ్యపేట రెవెన్యూ అధికారులు స్వాధీన పరుచుకోవడం జరిగింది. ఈ భూమిలో రెవెన్యూ వారి దొంగ పత్రాలతో ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసిన వారిపై చర్య తీసుకోకుండా ఇప్పటికీ రెండు మూడు సార్లు ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించి గత మూడు ఏళ్లుగా సాగు చేసుకోవడం జరుగుతుంది. మండల అధికారి సహకారంతో గ్రామ రెవెన్యూ అధికారులు రమేష్ ,వరలక్ష్మి పర్యవేక్షణ చేయవలసి ఉన్నప్పటికీ వారు నిర్లక్ష్యంగా అవినీతికి పాల్పడి అనధికార అనుమతిని ఇవ్వటం జరిగిందని, వీరిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు వినతి పత్రంలో పేర్కొన్నారు. దొంగ పత్రాలను జిల్లా కలెక్టర్ వారు రద్దుచేసి తగిన చర్యలకు ఆదేశించారు. ఈ భూమిలో దొంగ పత్రాలు రద్దు అయినందున ట్రాన్స్కో వారు వ్యవసాయ కనెక్షన్ ఇచ్చి ఉన్నందున దానిని కూడా వెంటనే తొలగించేందుకు జగ్గయ్యపేట రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకునేందుకు కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని కూడ ఆ వినతిపత్రం ద్వారా శ్రీనివాసరావు విన్నవించుకున్నారు.

## వాడపల్లి వేంకటేశ్వరస్వామి నూతన కేలెండర్‌ను

# ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం డిశంబర్ 30సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి నూతన (2025) సంవత్సర కేలండర్ ను రావులపాలెం




క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో సత్యానందరావు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన ఆంగ్ల సంవత్సరం మొదలుకొని స్వామి వారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణరెడ్డి,కరుటూరి నరసింహారావు,ముదునూరి వెంకటరాజు,కాయల జగన్నాధం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్చకుడి కూతురి ఆరోగ్యం కుదుటపడేలా

# అండగా మేముంటాం

**: నంద్యాల ఎంపీ శబరి**

**నంద్యాల టౌన్ డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** నంద్యాల ఎంపీ గారైన డాక్టర్ బైరెడ్డి శబరి ని కలిసి సాయిబాబా నగర్ లో ఒక అర్చకుని కూతురుకు అనారోగ్యం తో శాంతిరాం



హాస్పిటల్, నంద్యాల చికిత్స తీసుకుంటున్న నందిని అనే చిన్నారి అనారోగ్య సమస్య గురించి నంద్యాల ఎంపీ తో చర్చించిగా డాక్టర్ బైరెడ్డి శబరి చిన్నారి ఆరోగ్య సమస్య గురించి క్లుప్తంగా తెలుసుకుని స్పందించారు ఈ విషయమై అవసరమైతే నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకుపోయి ఈ చిన్నారికి న్యాయం చేస్తానని తెలియజేశారు.

## తండ్రి బాటలో ప్రయాణిస్తూ పేదలకు ఉచిత వైద్యం అందిస్తూ ప్రజాభిమానాన్ని పొందుతున్న

# ప్రముఖ ఆర్ఎంపీ డాక్టర్ వి జె నెహ్రూ

**అవనిగడ్డ /చల్లపల్లి డిసెంబర్ 30సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని చల్లపల్లిలో పేదల డాక్టర్ ఎవరు అంటే ముందుగా ఎవరైనా చెప్పేది ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ వక్కలగడ్డ కోటేశ్వరరావు అని ఎవరైనా చెప్పక తప్పదు కానీ డాక్టర్ కోటేశ్వరరావు కొన్ని సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుపేదలకు ఆర్.ఎం.పి వైద్యులుగా ఉంటూ మెరుగైన వైద్యాన్ని అందించారు ఆయన చెయ్యి వేస్తే చాలు జ్వరం తన దారిన తాను పారిపోతుందని పేదలు చెబుతూ ఉండేవారు కానీ అది వాస్తవమే అని డాక్టర్ కోటేశ్వరావు వద్ద వైద్యం పొందిన వారు చెప్పక తప్పటలేదు కానీ నిరంతరం నిరుపేదలకు అందుబాటులో ఉంటూ రోగులు ఆసుపత్రికి వచ్చిన సమయంలో వారిని ఎంతో అభిమానంతో పలకరిస్తూ వారికి అవసరమైన వైద్యాన్ని అందించి వారి ఇచ్చిన డబ్బులు తీసుకొని వైద్యాన్ని అందించేవారు నిరుపేదల నుండి ధనికుల వరకు ఆయన వద్ద వైద్యం పొందినవారే నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల నుండి ఆయన వద్దకు వైద్యం కొరకు వచ్చేవారు అకస్మాత్తుగా డాక్టర్ కోటేశ్వరరావు





అనారోగ్యంతో మృతి చెందటం జరిగింది తర్వాత తండ్రి ఆశయాలను కొనసాగిస్తానని ఆయన బాటలోనే ప్రయాణిస్తూ నిరుపేదలకు వైద్యం ఉచితముగా అందిస్తానని డాక్టర్ కోటేశ్వరావు కుమారుడు ప్రముఖ ఆర్.ఎం.పి వైద్యులు డాక్టర్ వి జె నెహ్రూ ముందుకు వచ్చి నిరుపేదలకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు ఆయన కూడా తండ్రి ఎలా నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని అందించారు డాక్టర్ నెహ్రూ కూడా అలానే మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు రోగులకు అందుబాటులో ఉంటూ ఆసుపత్రికి వచ్చిన రోగులను ఆప్యాయత పలకరిస్తూ వైద్యని అందించి అవసరమైన నిరుపేదలకు వారి ప్రయాణ చార్జీలు కూడా అందిస్తున్నారు ఆనాడు తండ్రి డాక్టర్ కోటేశ్వరరావు ఆసుపత్రికి వచ్చిన వైద్యులకు ఉచిత వైద్యం అందించడమే కాకుండా నిరుపేదలకు అవసరమైన మందులను కొని ఇవ్వడం వారి తిరిగి ఇంటికి వెళ్లడానికి ప్రయాణ చార్జీలు ఇవ్వడం జరుగుతుంది అదే పద్ధతిలో డాక్టర్ నెహ్రూ కూడా నిరుపేదలకు వైద్యం అందించి ఇంటికి తిరిగి వెళ్ళడానికి చార్జీలు కూడా లేని రోగులకు ప్రయాణ చార్జీలు ఇచ్చి పంపడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలి అంటే వేలాది రూపాయలు తీసుకుని వెళ్లాలి అని భయపడే రోజులలో ఉచిత వైద్యాన్ని అందించటం ఎంతవరకు సాధ్యము ఆలోచించవలసిన అవసరం ఉంది కానీ రోగుల నుండి ఏమీ ఆశించకుండా అందరూ క్షేమంగా సంతోషంగా ఉండాలని ఆరోగ్యవంతంగా నూరేళ్లు బ్రతకాలని డాక్టర్ నెహ్రూ కోరుకుంటూ నిరుపేదలకు ఉచిత వైద్యం అందించడాన్ని పలువురు అభినందించడంతోపాటు ఆయన చేస్తున్న కృషిని ప్రశంసిస్తున్నారు డాక్టర్ నెహ్రూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆరోగ్యవంతంగా ఉండాలని రోగులు ఆశీర్వాదాలు అందిస్తున్నారు.

## ఎస్టీ వర్గీకరణ చేసి సామాజిక...

# న్యాయం అందించాలి

**ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్**

**మహబూబాబాద్ డిసెంబర్ 29 సూర్య న్యూస్:-** తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ చేసి సామాజిక న్యాయం అందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని



ఆదివాసి హక్కుల తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు అధ్యక్షుడు వట్టం ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం బయ్యారం మండలంలోని కాచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆలెం కృష్ణ అధ్యక్షతన తుడుం దెబ్బ సమావేశమును నిర్వహించారు. ముందుగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడుతూ 1996లో ఆదివాసుల హక్కులకై తుడుం దెబ్బ ఏర్పడిందని ఆనాటి నుండి నేటి వరకు అదిలాబాదు



నుండి శ్రీకాకుళం వరకు ఆదివాసుల హక్కులకై పోరాడుతున్నామని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు ఎస్టీ వర్గీకరణ కూడా చేసి అందులో అణగారిన కులాలకు రిజర్వేషన్ పొందని వారికి, సామాజిక న్యాయం అందించెందుకు ప్రకటన విడుదల చేశారని ,ఎస్టీ వర్గీకరణను రాష్ట్ర తుడుం దెబ్బ నాయకులు ప్రజలు ఆహ్వానిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసి మంచి పని చేసిందని తెలిపారు. ఎస్టీలలో ఆదివాసులు వెనుకబడి రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందలేకపోతున్నారని, పోడు భూమి సుమారుగా 14 లక్షల ఎకరాలు పంపిణీ చేయవలసి ఉన్నా 6 లక్షల ఎకరాల భూమి గత ప్రభుత్వాలు పంపిణీ చేశారని,ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్టీలలో 32 ఉప కులాలు పాలకులు చేర్చారని, ప్రభుత్వం ఒక కమీషన్ వేసి వర్గీకరణ చేపట్టే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం పొందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్టీల పేరుతో వలస వాదులు కొంతమంది రాజకీయ, సామాజిక, ఉద్యోగ అవకాశాలు,పొందుతున్నారని, ఆదివాసులలో ఇంకా వెనుకబాటు తనమే ఉన్నదని అన్నారు. వారికి సరైన న్యాయం చేరేవరకు ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నిత్యం పోరాడుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకులను శాలువాలతో మండల నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహిళ అధ్యక్షురాలు వినా రాణి,కార్యదర్శి ఈర్ప మీనా, మండల ప్రధాన కార్యదర్శి బొల్లి మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లకో సాధన కోసం కులమతాలు కోసం

# అతీతంగా పోరాడుదాం

**ఎస్సీ, ఎస్టీ బిసి,మైనారిటీ ల సంక్షేమం కోసం కలిసికట్టుగా పోరాడుద్దామంటూ పిలుపు**

**గ్రేటర్ రాయలసీమ అధ్యక్షుడు దేరంగుల ముత్యాలు**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 29 సూర్య న్యూస్** కోల్పోతున్న రిజర్వేషన్ల పట్టు కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తానని రిజర్వేషన్ల సంరక్షణ సమితి గ్రేటర్ రాయలసీమ అధ్యక్షుడు దేరంగుల





ముత్యాలు అన్నారు. ఆదివారం భాకా రపేట స్థానిక విలేకరుల సమావేశంలో గ్రేటర్ రాయల సీమ అధ్యక్షుడు దేరంగుల ముత్యాలు మాట్లాడుతూ రిజ ర్వేషన్ల ఉనికిని కాపాడుకోవడం కోసం కుల మత ప్రాంతీయ భేదాలకు అతీతంగా పోరాడు తానన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ల సంక్షేమం కోసం ప్రభుత్వ రంగాలతో పాటు,ప్రైవేటు రంగాలలో కూడా రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా అన్ని కులాలకు కేటాయించిన రిజర్వేషన్లను ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాలు వారు ఐక్యమత్యంతో చేసిన పోరాటాల వల్లనే బీసీ డిక్లరేషన్ సాధ్యమైందని వెల్లడించారు. రిజర్వేషన్ల అమలలో ప్రభుత్వాలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. రిజర్వేషన్ల తోనే వెనుకబడిన ఆయా కులాల వారు సామాజికంగానూ, ఆర్థికంగానూ,రాజకీయంగాను అభివృద్ధి చెందుతారని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ఫలాలు పొందడం ప్రతి పౌరుని హక్కు అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల హక్కులను కాల రాస్తే ,సహించే ప్రసక్తే లేదని అందుకోసం పోరాటాలు తప్పవని అన్నారు. తాము పొందాల్సిన రిజర్వేషన్ల హక్కులను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో కలిసికట్టుగా పోరాడి సాధించుకుం దామని ఆయన పిలుపునిచ్చారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రిజర్వేషన్ల సంరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశైలంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 30 సూర్య న్యూస్** శ్రీశైలం మహా క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆదివారం సెలవు రోజు సోమవారము సోమతి అమావాస్య కావడంతో ఆలయానికి క్యూ లైన్ లన్నీ కిటకిట లాడాయి. రెండు తెలుగు రాష్ట్రాలలో నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులతో క్యూలైన్ లన్ని కిక్కిరిడిశాయి. ఉచిత దర్శనానికి నాలుగు గంటల సమయము, టికెట్ల దర్శనానికి రెండు గంటల సమయం పడుతుండడంతో భక్తులు క్యూ లైన్ లో కంపార్ట్ మెంట్లో వేచి వున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని ఆలయ ఈవో శ్రీనివాసరావు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ సిబ్బందికి ఆదేశించారు.





# నూతన సంవత్సర వేడుకలపై సి.బెళగల్ ఎస్సై హెచ్చరికలు

**సి.బెళగల్ డిసెంబర్ 30 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు 31.12.2004 నూతన సంవత్సరం వేడుకల సంబంధించిన ఈ క్రింది సూచనలను జారీ చేయడమైనది. ఈ సందర్భంగా ఎస్సై తిమ్మారెడ్డి మాట్లాడుతూ సి .బెళగల్ పోలీసు స్టేషన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ ఆమలులో ఉంటుందని,. మద్యం తాగి వాహనం నడపడం మోటర్ వాహనాల చట్టం 185 ప్రకారం నేరం, ఏపీ ఎక్స్చేంజ్ యాక్ట్ ,ప్రకారము దానికి 10,000/ రూపాయలు జరిమానా లేక 6నెలల జైలు శిక్ష పడుతుందని,డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుంది, మద్యం షాపులు గవర్నమెంట్ అనుమతించిన సమయం వరకే తెరచి వుంచాలి. మైనర్లు వాహనాన్ని నడపకూడదు. వాహన యజమానులపై మరియు వారి తల్లిదండ్రుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొబడతాయి అని హెచ్చరించారు, ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసివేయకూడదు. అలా సైలెన్సర్లు తీసివేసిన వాహనాలను,వాహనాల యజమాను లను, నడిపినా వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనబ డును. వాహనాలను అధిక వేగంతో,ప్రమాదకర డ్రైవింగ్ మరియు ప్రజా ప్రదేశాల్లో రేసింగ్ చేయడం కూడా మోటర్ వాహనాల చట్టం సెక్షన్ 183,184 ప్రకారం శిక్షార్హం.. వేడుకల పేరుతో మహిళల పట్ల, ఇతర వాహనదారుల పట్ల



అసభ్యకంగా,అమర్యాదగా ప్రవర్తించరాదు. కొందరు వ్యక్తులు శుభాకాంక్షలు చెప్పు నెపము తో ఈవ్ టీజింగ్, స్నాచింగ్ చేయుటకు అవకాశాలు ఉండవచ్చును, కానుక మహిళలు జాగ్రత్తగా వుండవలెను. పోలీసు వారికి వెంటనే సమాచార అందించాలి అని అన్నారు. ఎవరైనా నూతన సంవత్సర ఈవెంట్స్ కార్యక్రమములు నిర్వహించదలచుకుంటే ముందుగా కర్నూలు S.D.P.O అనుమతి తీసుకొనవలెను. అట్టి వారికి 01:00 %గాంవీ% వరకు షరతుల మేరకు అనుమతించబడును. రోడ్లపైన ట్రాఫిక్ జామ్ చేసి, కేకులు కట్ చేయరాదు. అలా చేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. %ఞ.జీ% లకు, స్పీకర్స్ లకు కూడా ఏలాంటి పర్మిషన్స్ లేవు రోడ్లపైన ఉన్న బారికేడ్స్ గాని, డివైడర్స్ గాని, రోడ్లకు ఇరువైపున ఉన్న మొక్కలను గాని Damage చేసిన ఏడల (ది Prevention అఫ్ డామేజ్ టు పబ్లిక్ Property Act) ప్రకారము వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును రోడ్లపైన గాని,రోడ్ల జంక్షన్లలో గాని ఏలాంటి క్రాకర్స్ (టపాకాయలు) పేల్చిన ఏడల ( ఏపీ Explosive యాక్ట్ ) ప్రకారము వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును, ఏ ఇతర న్యుసేన్స్ వలన ప్రజల శాంతియుత జీవితానికి భంగము కలిగించిన Nuisance యాక్ట్ బిన్ ప్రకారము చర్యలు తీసుకోనబడును. ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును. చర్యలకు పాల్పడిన వారికి సదరు నేరము వివరములు వారి అదార్ కార్డ్ కు లింక్ చేయబడును. ఎస్సై. తిమ్మారెడ్డి తెలియజేశారు.

రావులపాలెంలో డాక్టర్స్ కిచెన్ క్లౌడ్ ను ప్రారంభించిన

# ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆత్రేయపురం డిశంబర్ 30సూర్య న్యూస్ :** రావులపాలెం సెంటర్ లో వాసిరెడ్డి హరీష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్స్ కిచెన్ క్లౌడ్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభి ంచారు. సిరి ధాన్యాలతో తయారు చేసిన టిఫిన్స్, స్నాక్స్, స్వీట్స్ ను రుచి చూసిన సత్యానందరావు యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రధాని కార్యదర్శి ఆకుల రామకృష్ణ, రావులపాలెం మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, పడాల కొండారెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలలో

# నిబంధనలు పాటించాలి

ఎస్ఐ సూర్య శ్రీనివాస్

పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు,పోలీస్ అధికారులు హెచ్చరిక

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు,ఐపిఎస్. ఆదేశాల డీసీపీ మహేశ్వర రాజు,ఏసీపీ %ూ దీ% జి తిలక్ జగ్గయ్యపేట సీఐ.పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మేరకు 2025 ఈ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేది రాత్రి నిర్వహి%శీ%చుకొనే వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పనిసరి చేయటమైనది. కావున ప్రజలు ఈ విషయాన్నీ గుర్తించి పోలీసులకు సహకరిస్తూ,పోలీసు విధించే కఠిన చర్యల నుంచి దూరంగా వుండాలని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేర కు చిల్లకల్లు ఎస్ఐ %ు% సూర్య శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల ప్రజలకు సూచనలు, అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేదు.రాత్రి 11 గంటల తరువాత వాహనములు నడుపు వ్యక్తి అతి వేగంగా,అజాగ్రత్తగా వాహనము నడపరాదు. వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ నడపరాదు.మద్యం సేవించి వాహనములు నడపరాదు. ప్రధాన రహదారులు అయిన చిల్లకల్లు జగ్గయ్యపేట రోడ్డు,మండల పరిధి లో హైవే రోడ్డు,గ్రామాల్లో సిసి రోడ్ల పై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడును. రోడ్డు వైపు అనుమతించబడదు. గు%శీ%పులు గుంపులుగా చేరి నడి రోడ్డు పై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.డిసెంబర్ 31వ తేది రాత్రివేళ కేకలు వేస్తూ వాహనములపై తిరుగ రాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.డిసెంబర్ 31వ తేది రాత్రివేళ మండలం లో గస్తీ ముమ్మరంగా వుంటుంది. ప్రత్యేక హెచ్చరిక. మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై చర్యలు తీసుకోన బడును. ద్విచక్ర వాహనాలకు సైలంసర్ తీసివేసి అధిక శబ్దాలతో హెూరేత్తి%శీ%చడం, అతి వేఘం తో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం, బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్దులకు, చిన్న పిల్లలకు,రోగులకు ఇబ్బంది కలుగుతుంది కావున ఇలాంటి వాటికీ పాల్పడితే తగిన చర్యలు తీసుకోనబడును. అలాగే పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంది పై సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణం లో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదములకు లోనుకాకుండా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్ఐ టి. సూర్య శ్రీనివాస్ తెలిపారు.



తెలుగు భాషా పరిరక్షణకు తెలుగు దేశం ప్రభుత్వం

# వెంటనే చర్యలు చేపట్టాలి

: జింకా సుబ్రహ్మణ్యం

**ప్రొద్దుటూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్** తెలుగు భాష పరిరక్షణకు ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల వేదికపై కడప జిల్లా రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ప్రభుత్వానికి విన్నవించారు. విజయవాడలో 28, 29వ తేదీలలో జరిగిన ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహా సభలలో సాహితీ సంస్థల ప్రతినిధుల సభలో ఆయన ప్రసంగించారు. అధికార భాష సంఘం, తెలుగు అకాడమీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం త్వరలోనే పునరుద్ధరించి భాషా వికాసానికి పాటు పడాలని ఆయన కోరారు. రచయితలు రాసిన పుస్తకాల నుండి ప్రభుత్వం పక్షాన 2013 సంవత్సరం తర్వాత 2022లో కొనుగోలు చేశారని ప్రస్తుతం పుస్తకాలు కొనుగోలు చేయడం లేదని రచయితలు పుస్తకాలు కొనుగోలు చేయడం ద్వారా రచయితలు ప్రోత్సహించడం మాత్రమే కాక గ్రంధాలయ వికాసానికి తోడ్పడినట్లు అవుతుందన్నారు. సాహితీ సంఘాలన్నింటిని ఏకం చేసి వాటిని ఒక సమాఖ్య ఏర్పాటుచేసి ఒక డైరెక్టర్ని రూపొందించడం ఎంతైనా అవసరమని ఆయన తెలిపారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సభలో దాదాపు 30 మంది సాహితీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎస్పీ చేతుల మీదగా కొత్తపేట...

# ఎస్సై సురేంద్రకు క్యాంప్ రివార్డు

**కొత్తపేట డిశంబర్ 30సూర్య న్యూస్ :** కొత్తపేట ఎస్సై సురేంద్రకు ఎస్పీ చేతుల మీదగా క్యాప్ రివార్డు లభించింది.విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎస్సై సురేంద్రకు అమలాపురం జిల్లా ఎస్పీ కృష్ణారావు చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు అందుకున్నారు. కొత్తపేట స్టేషన్లో పెండింగ్ కేసులను సత్వర పరిష్కారం చేసినందుకు ఎస్సై సురేంద్రకు ఈ రివార్డు వరించింది. ఎస్సై సురేంద్రను పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



# నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

: నగర పోలీస్ కమీషనర్

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 30 సూర్య న్యూస్** విజయవాడ నగర ప్రజలకు , పోలీస్ సిబ్బంది మరియు అధికారులు ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్. వి రాజశేఖర్ బాబు , ఐ. పి. ఎస్. 2025 వ నూతన నూతన సంవత్సర శుభాకాంక్షలు, ఈ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేది రాత్రి నిర్వహి%శీ%చుకొనే వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పని సరి చేయటమైనది. కావున ప్రజలు ఈ విషయాన్నీ గుర్తించి పోలీసులకు సహకరిస్తూ, పోలీసు కఠిన చర్యలు నుంచి దూరంగా వుండాలని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ప్రజలను కోరడం మైనది.నగర ప్రజలకు సూచనలు అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేదు. రాత్రి 11 గంటల తరువాత వాహనములు నడుపు వ్యక్తి అతి వేఘంగా, అజాగ్రత్తగా వాహనము నడప రాదు.ట్రిపుల్ రైడింగ్ చేసి వాహనము నడుప రాదు. మద్యం సేవించి వాహనములు నడుప రాదు. ప్రధాన రహదారులు అయిన బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డు, బి.ఆర్.టి. ఎస్. రోడ్ల పై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడును. అదే విధంగా బెంజ్ సర్కిల్



ఫ్లైఓవర్లు (కొత్త, పాత) , కనక దుర్గా ఫ్లైఓవర్ ల పై ట్రాఫిక్ అనుమతించ బడదు. గుంపులు గుంపులుగా చేరి నడి రోడ్డు పై కేకులు కోసి అల్లర్లు చేయరాదు. డిసెంబర్ 31వ తేది రాత్రివేళ కేకలు వేస్తూ వాహనములపై తిరుగ రాదు. హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు. డిసెంబర్ 31వ తేది రాత్రివేళ నగరంలో గస్తీ ముమ్మరంగా వుంటుంది. ప్రత్యేక హెచ్చరికమద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై చర్యలు తీసుకోన బడును. ద్విచక్ర వాహనాలకు సైలంసర్ తీసివేసి అధిక శబ్దాలతో హెూరేత్తి%శీ%చడం, అతి వేఘం తో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం, బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్దులకు, చిన్న పిల్లలకు , రోగులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికీ పాల్పడితే తగిన చర్యలు తీసుకోన బడును. పై సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణం లో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదములకు లోనుకాకుండా జరుపుకోవాలని ట్రాఫిక్ పోలీసు వారి విజ్ఞప్తి..

సిపిఎం ఆధ్వర్యంలో నీటి పైప్ లైన్‌ని


# అడ్డుకున్న రైతులు

**తుగ్గలి డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** మండలంలోని జొన్నగిరి గ్రామంలో ధర్నా చేసిన సిపిఎం నాయకులు,గోల్డ్ మైనింగ్ కంపెనీ హంద్రీ కాలువ నుంచి నీరు తీసుకు వెళుతున్నారు. కావున జొన్నగిరిలో వాళ్లు ఏర్పాటు చేసే పైప్ లైన్ ద్వారా చెరువు కి నీళ్లు నింపాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెరువులో నీళ్లు ఉంటే తాగడానికి నీరు, పశువులకు,మేకలకు, పొలాల్లో వేసిన బోర్లకు నీటి సదుపాయం కూడా బాగుంటుందని.తాగడానికి నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.గోల్డ్ మైనింగ్ సంస్థ వారికి జొన్నగిరి రైతులు పైప్ లైన్ కోసం భూమిని ఇచ్చారు.జొన్నగిరి గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉండడంతో గోల్డ్ మైనింగ్ సంస్థ వారు ఇక్కడ ఒక వాలు ఏర్పాటు చేసి నీళ్లు ఇవ్వాలని రైతులు కోరారు.అందుకు అంగీకరించలేదని రైతులు సిపిఎం నాయకులు ధర్నా చేశారు.జొన్నగిరి రైతులు పైప్ లైన్ కోసం భూములను ఇచ్చినందుకు అక్కడ ఒక వాలు ఏర్పాటు చేసి చెరువుకు నీళ్లు మళ్లించాలని రైతులు ధర్నా చేశారు.జొన్నగిరి పోలీస్ వారు రెండు రోజులు పని చేయకుండా నిలిపివేస్తామని సమస్య పరిష్కరించుకోండి అన్నారు.గోల్డ్ మైనింగ్ సంస్థ వారు రైతులకు హామీ ఇచ్చేవరకు పైప్ లైన్ పనులను జరగనివ్వము అని రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అనుబంధం రైతు సంఘ మండల కార్యదర్శి కొండారెడ్డి,అద్దంకి నాగర్జున,రైతులు లోకనాథ్ రెడ్డి,చిన్న జొన్నగిరి,గుంత హనుమన్న,హెూటల్ వెంకటేశు,ఈరన్న తదితర రైతులు పాల్గొన్నారు.





# అమిత్ షా రాజీనామా చేయాలి



**చిలమత్తూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానిస్తూ అహంకారంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని సిపిఎం నాయకులు అన్నారు. ఈ మేరకు చిలమత్తూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్,రామచంద్ర, నరసింహ, అశ్వత్థా రెడ్డి, సావిత్రమ్మ,జులేఖమ్మ తదితరులు పాల్గొన్నారు.

భోగేశ్వరం తలుచుకుంటే...

# భోగభాగ్యాలు కలుగును

**పామిడి డిసెంబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయము నందు సోమవారం మూల విరాట్ కి ప్రత్యేక పూజలు చేసి అలయ అదికారి కృష్ణయ్య ప్రధాన అర్చకుడు రాము స్వామి ఆధ్వర్యంలో పలురాకల అభిషేకాలు అర్చనలు చేసి స్వామివారిని అలంకరించారు అనంతరం భక్తాదులు మాట్లాడుతూ శ్రీ భోగేశ్వర స్వామిని తలుచుకుంటే భోగభాగ్యాలు కలగడమే గాక వారి కుటుంబాలు ఎప్పటికీ చిరునవ్వుతో చిరకాలం చిరస్థాయిగా ఆరోగ్యంగా ఉంటారు ఎందుకంటే శివుని ఆగ్నే లేనిది చీమైనా కొట్టదు అలాంటి దేవుడు నీలకంఠేశ్వరుడు కనుక ఈ భోగేశ్వర స్వామి జీవితం ధన్యం రాయలసీమలోని ఇక్కడ భోగేశ్వర స్వామి సుప్రసిద్ధ ప్రసీదగాల్సింది ఎందుకంటే పురాణ కథనాలు ఇట్లు పామిడి పట్టణాన్ని గతంలో పాముడి అని పిలిచేవారు ఇక్కడ ఉన్న శివలింగానికి నాగుపాము చుట్టు వేసుకొని ఉండడం వల్ల పాము ముడి ఉండేది ఇప్పుడు కాలక్రమమైన మారే కొద్ది పామిడి అని పేరుగాంచినది ఈ మహిమ గల దేవుడు భోగేశ్వరుని తలుచుకునే అందరూ హాయిగా ఉండాలని భక్తాలు తెలియజేశారు.



చేనేతల కుల బాంధవులు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు

# సన్మాన కార్యక్రమానికి ఆహ్వానం

సోమందేపల్లి చేనేత నేసే కుల సంఘం నాయకులు

**సోమందేపల్లి డిసెంబర్ 30 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి చేనేత నేసే కులస్తుల తరపున కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు,అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత నేసే పెద్దలను,చేనేత నాయకులను,చేనేత కులస్తులను, జనవరి 04 - 01 - 2025 తారీఖున ధర్మవరంలో సన్మానిస్తున్నట్లు సోమందేపల్లి చేనేత నేసే కుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి చేనేత కులస్తులు, చేనేత నేసే సంఘం నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమందేపల్లి లో చేనేత కులస్తులకు కరపత్రాలు పంచుతూ సోమందేపల్లి మండల నేచే చేనేత కులస్తులు నాయకులు, డీ.సీ ఈశ్వరయ్య, సి.సి హరి, రంగన గోపాల్, గట్ట మహేంద్ర,పిలుపునిచ్చారు.




పోలీస్ వార్షిక నేర నివేదికను విడుదల చేసిన...

# జిల్లా యస్.పి. జి. కృష్ణకాంత్

## బాలలు మరియు మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది

## జిల్లాలో టెక్నాలజీని ఉపయోగిస్తూ నేరాలను అదుపు చేస్తున్నాం

**నెల్లూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** పోలీస్ శాఖలో సమర్ధవంతమైన పనీతీరు, మరుగైన పోలీసింగ్ తో సేరాల తగ్గుదల జిల్లా యస్.పి. గుడ్ %ఢ% బాడ్ టచ్, మహిళా సంబందిత నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, రహదారి భద్రతా నియమాలపై క్షేత్రస్థాయిలో ప్రజలు మరియు విద్యార్థులకు విస్తృతంగా అవగాహనసదస్సులు నిర్వహించడం ద్వారా, 20023 తో పోలిస్తే 2024 సంవత్సరంలోక్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ 13.5% తగ్గుదల.జిల్లాలో వరకట్న మరణాల కేసులు 2024 లో అసలు నమోదు కాలేదు.2023 తో పోలిస్తే 2024లో డెకాయిటీ కేసులు 78%, అటెంప్ట్ టు మర్డర్ కేసులు 66%, చీటింగ్ కేసులు 30.5% రిస్ కేసులు 25%, గ్రీనియస్ హర్ట్ కేసులు 25%, రోడ్డు ప్రమాదాలు 25%, రాబరీ కేసులు 23%, %ూజ/ూ% కేసులు 10.5% గణనీయమైన తగ్గుదల.2024లో 4 విడతలు గా జరిగిన లోక్ అదాలత్ లో 74065 కేసులను పరిష్కరించడం జరిగింది, నెల్లూరు జిల్లాకు రాష్ట్రంలోనే మొదటి స్థానం లభించింది.జిల్లాలో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నాం..2024 పలు సంచలనాత్మక కేసులు వేదన. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక బృందాలతో సాంకేతికత ఆధారంగా, ఉత్తమ ప్రయత్నాల ఫలితంగా కావలి టౌన్ పరిధిలో 14 నెలల బాలుని మిస్సింగ్ కేసుచేదింపు.పోక్సో మరియు క్రం అగైనెస్ట్ ఉమెన్ నకు సంబంధించి 11 కేసులలో, 2 వరకట్న




మరణాలు, 2 అటెంప్ట్ టు మర్డర్ కేసులలో నిందితులకు కఠిన శిక్షలు, జరమానా విదించేలా చేసిన నెల్లూరు పోలీసులు.ప్రజా పేర్యాదుల పరిష్కార కార్యక్రమంతో సామాన్య ప్రజలకు చేరువై దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ సమస్యలను వెంటనే పరిష్కరించి ముఖ్యంగా వృద్దులకు అండగా నిలిచాం.మొబైల్స్ మిస్సింగ్ ఫిర్యాదులకు వెంటనే స్వీకరించి ఏడు విడతలలో సుమారు 8 కోట్ల విలువ గల 3000 సెల్ ఫోన్ లను భాధితులకు అందజేత.డయల్ 112 వ్యవస్థను పటిష్ట పరిచి ఆపద నచ్చిందంటే వెనువెంటనే సహాయం అందేలా కృషి చేశాం.. పలు రకాల సమస్యలతో ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తులను రక్షిందాం.పటిష్టంగా ఎన్ఫోర్స్మెంట్... ట్రాఫిక్ నిబంధనల అమలు, 34,780 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదు, రూ.1,80,43,100/– చలానా విధింపు, 6334 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు, ఓపెన్ డ్రింకింగ్ 8652 కేసులు నమోదు.పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లాలో పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహణ.స్పోర్ట్స్ మీట్– 2024 నిర్వహించి పోలీసు సిబ్బందిలో నూతనోత్తేజం,మొరాలిటీ పెంపొందింపు,జిల్లాలో వర్షాలు కురిసి చెరువులు, వాగులు నదులు పొంగి పొర్లడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టిలా నెల్లూరు పోలీస్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేసారు.నేర నియంత్రణకు ప్రతి గ్రామంలో, అన్ని కూడళ్ళలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొనే విధంగా అవగాహన కల్పిస్తున్నామ 2025 లో సరికొత్త పోలిసింగ్ తో జిల్లా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తాం అని తెలిపారు.

### సమస్యలు పరిష్కరించాలి అంటూ...

# కమిషనర్‌కు వినతులు

**పవన్ కళ్యాణ్ ఆశయాలు అనుగొనంగా పని చేయాలి**

**నెల్లూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** గత పది సంవత్సరాలుగా జవాబు దారీతనాన్ని చూపిస్తామంటూ న్యూ ఏజ్ పాలిటిక్స్ కి నిలువుటద్దం లా నిలుస్తున్న పవన్ కళ్యాణ్





ఆశయాలకు అనుగుణంగా నడవడం సగర్వంగా భావిస్తున్నాం అని జనసేన పార్టీ కిషోర్ గునుకుల అన్నారు.నెల్లూరు కమీషనర్ ని కార్పొరేషన్ లోని పలు సమస్యల గురించి జిల్లా నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,కృష్ణారెడ్డి మరియూ ఇతర నాయకుల తో జిల్లా ప్రధాన కార్యదర్శి, నెల్లూరు సిటీ పర్య వేక్షకులుకిషోర్ గునుకుల కల వడం జరిగింది.మూడవ డివిజ న్లోని కాలవలు లేకపోవడాన్ని.. 51వ డివిజన్లో డస్ట్ బిన్ లేక సరిగ్గా క్లీనింగ్ చేయక అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని పరిశీలించాలని అదేవిధంగా 49వ డివిజన్ మెట్ల రేవు సాయిబాబా మందిరం నందు కాలువ కోసం డ్రైనేజీ వ్యవస్థ కోసం తవ్విన రోడ్లను వైసీపీ నిర్లక్ష్యం వల్ల అలాగే వదిలిపోవడం వల్ల కింద పంది కుక్కలు లోడి రోడ్డు పడిపోయేటట్టు మన విషయాన్ని కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు.హరనాధ పురంలో ఆర్ అండ్ బిల్డింగ్ బార్డర్ దాటి ఉన్న ఆక్రమణలు తొలగించవలసిందిగా కిషోర్ కోరారు...మున్సిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ ,నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ సమన్వయంతో నెల్లూరు కార్పొరేషన్ సర్వాంగ సుందరంగా తయారవుతుంది... ఎక్కడ కూడా ఆలస్యం అనేది లేకుండా అభివృద్ధి పదంలో పట్టణం సాగుతుంది.వారి దృష్టికి రాని కొన్ని అంశాలను వారి దృష్టికి తీసుకొచ్చేందుకు ఇక్కడికి వచ్చాం అని తెలిపారు.

## బొకేల బదులు నోట్ బుక్స్ డైరీలు ఇవ్వండి

**ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 30 సూర్య న్యూస్:** నను కలిసేందుకు వస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలకు బదులు నోట్ బుక్స్, డిక్షనరీలు, లైబ్రరీ బుక్స్



ఇస్తే చాలా సంతోషిస్తానని ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. పుష్ప గుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలను తీసుకురావద్దన్నారు. తనపై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలవడమే తనకు మరిచిపోలేని జ్ఞాపకమన్నారు. ఇకపై తనను కలిసేందుకు వచ్చేవారు ఏమీ తీసుకురాకపోయినా ఫర్వాలేదని అన్నారు. ఏదో ఒకటి ఫార్మాలిటీగా తీసుకురావాలనుకుంటే మాత్రం విద్యార్థులకు పనికొచ్చే నోట్ బుక్స్, డిక్షనరీలు, లైబ్రరీ బుక్స్ తీసుకొని రావాలని కోరారు. దయచేసి అందరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు.

### బ్యాంకు అధికారులతో మాట్లాడి

## న్యాయం జరిగేలా చూస్తాం:ఆర్డీవో చెన్నయ్య

**పులివెందుల డిసెంబర్ 30 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక పుల్లారెడ్డి హాస్పిటల్ సమీపంలో ఉన్న షేక్ బషీరున్ బీ అనే మహిళ తన తండ్రి రాసిచ్చిన ఇంటిని



తన కాకుండా చేస్తున్నారంటూ ఇంటి పై తనకు తెలియకుండా తోడబుట్టిన వారు రుణం తెచ్చుకున్నారని ఆవేదన చేస్తూ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు నడిరోడ్డుపై కూర్చుని తనకు న్యాయం చేయాలంటూ నిరసన చేపట్టడంతో పట్టణ ఎస్ఐ నారాయణ అక్కడకు చేరుకొని రాత్రి వేళల్లో రోడ్డుపై ఒంటరిగా మహిళ కూర్చోవడం మంచిది కాదని సమస్యపై రేపు సంబంధిత అధికారుల తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని సర్దిచెప్పి పంపడం జరిగింది. ఈ విషయమై సోమవారం ఉదయం ఇంచార్జ్ ఆర్డీవో చెన్నయ్య, తాహసిల్దార్ నజీర్ అహ్మద్, అర్బన్ సీఐ నరసింహులు ఆమె ఇంటికి చేరుకొని సంబంధిత పత్రాలను తనిఖీ చేసి బ్యాంకు అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

### నూతన సంవత్సర వేడుకలు...

## ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి

**ప్రభుత్వ నిర్బంధనలకు అతిక్రమిస్తే తాటతీస్తా**

**భాకరాపేట ఎస్సై రాఘువేంద్ర**

**చిన్న గొట్టిగల్ డిసెంబర్ 29 సూర్య న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రభుత్వ నిబంధనలకు అతిక్రమిస్తే తాటతేస్తానని భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన పత్రికా



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా డిసెంబర్ 31వ తేదీన రాత్రి పోలీస్ శాఖ ఆంక్షలు పరచడం జరుగు తుంది అన్నారు. అంతేకా కుండా రాత్రిపూట యువతి యువకులు ప్రజలు గుంపులుగా తిరగడం పెద్దగా శబ్దాలు చేస్తూ మోటర్ సైకిల్ నడపడం రోడ్లమీద కేకులు కట్ చేయడం వంటి కార్యక్రమాలను ని ఉపయోగించడం జరిగిందన్నారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాలలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని తప్పనిసరిగా పోలీసు అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రధానా ప్రాంతాలలో మమ్మరం చేస్తామనిపోలీస్ గస్తీని మమ్మరం చేస్తామని ప్రభుత్వ నిబంధనలకు అతిక్రమిస్తే పాట తీస్తామని భాకరాపేట ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు.

### రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్‌ను....

# అగౌరవపర్చడం దుర్మార్గం

**కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి**

**అమిత్ షాకు ఉన్న అన్నిపదవుల నుండి తొలగించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన**

**పోలవరం డిసెంబర్ 30సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ ను అవమాన పరిచేలా మాట్లాడిన కేంద్ర హెూం శాఖామంత్రి అమిత్ షా ను అన్నిపదవుల నుండి తొలగించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. అమిత్ షా వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలో భాగంగా సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సొబ్బన మోహన్ లు మాట్లాడుతూ పార్లమెంట్ సభలో డా బి ఆర్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ సభలో మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు ఆదర్శం గా చూస్తుంటే ఈ దేశంలోనే రాజ్యాంగంద్వారా పదవులు అనుభవిస్తూ



అగౌరవపర్చడం ఎంతవరకు సమంజసమని అన్నారు. పార్లమెంట్ సభల్లో అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా పై ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు.భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ని అమలు చేసేలా బీజేపీ ప్రయత్నం చేస్తుందని విమర్శలు చేశారు.అంబేద్కర్ కొందరివారు కాదని అందరివాడని అన్నారు.డా బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డా బి ఆర్ అంబేద్కర్ కు, జాతి ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో కలసి వచ్చే ప్రజాసంఘాలతో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి చలపతిరావు, ప్రజాసంఘాల నాయకులు మిడియం పండు దొర,కుంజం నాగబాబు, కాకి బాలరాజు,ఈర్నాల జాన్,దోర్నాల గంగాధర్,మడకం వీరస్వామి, బొల్లెంపల్లి యెషయా,కాకి రాజు,కవల సురేష్,కుక్కల రాంబాబు పొలమటి శ్రీను పెంటపాటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

### ర్యాలీ కేశవ స్వామికి...

## భక్తులు విరాళం

**ఆత్రేయపురం డిశంబర్ 30సూర్య న్యూస్ :** ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవం కేశవ స్వామికి భక్తులు విరాళం




అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రపంచ అద్భుత ఆలయం ఎప్పుడు నిత్యం కాల మధ్య నుండి నీరు ప్రవహిస్తూ స్వయంభుగా వెలసిన ముందు పురుషురూపం వెనుక స్త్రీ రూపం కలిగి ఉన్న ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదానానికి హైదరాబాద్ చెందిన షాయిని సాయి సందీప్ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని అన్నదాన అభివృద్ధికి రూ.10,216 ఆలే అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, అసిస్టెంట్ శ్రీను ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

### జగనన్న కాలనీ 24 వేల ఇళ్ల పట్టాల పంపిణీ పై...

## ప్రభుత్వానికి ఫిర్యాదు...మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్** స్థానిక శాసనసభ్యులు వరదరాజుల రెడ్డి జగనన్న కాలనీ 24 వేల ఇళ్ల పట్టాలు పంపిణీ పై ప్రభుత్వంకు ఫిర్యాదు చేశారని, 470



ఎకరాలు కొని 24 వేల ఇంటి స్థలాలు పంపిణీలో అవినీతి జరిగిందని పిర్యాదు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేశారని దీనిపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వి వారణచేపట్టాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 470 ఎకరాల భూమిని బినామీ పేర్లతో ముందుగానే కొని 40 లక్షలతో ప్రభుత్వానికి అమ్మినారని స్థానిక ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఫిర్యాదు చేశారని, రైతుల వద్దనుండి ఎక్కువ ధరకు భూమిని ప్రభుత్వంకు ఇచ్చారనే ఆరోపణ కూడా చేశారన్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ హరికిరణ్ నిబంధనల ప్రకారమే భూములు కొన్నారని అన్నారు . ప్రొద్దుటూరు మండలం లోని పొట్టిపాడు బొల్లవరం , రామేశ్వరం, మినాపురం మొత్తము మూడు లేవుట్ వేయడం వల్ల చుట్టు ప్రక్కల వారి భూములకు ధరలు పెరిగాయని అన్నారు. 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం పార్టీ గతంలో ఒక పెదవానికి కూడా ఇంటి పట్టాలు ఇవ్వలేదన్నారు. పేదలను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వమిదేని పేర్కొన్నారు.. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇళ్లు మంజూరు చేశామని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క పేదవాడు ఇళ్లు పొందారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు పేర్కొన్నారు. ఈ భూమిపై అవినీతి జరిగిందని భావిస్తే విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ విభాగంలో విచారణలో ఆవినీతి జరిగి ఉంటే అనివేదికను కలెక్టర్ ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు చెప్పాలని పేర్కొన్నారు . అవినీతి చేయని వారిపై నరదరాజులు రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సీ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై అశోక్ కుమార్ కు క్యాష్ రివార్డు

**అమలాపురంలో ఎస్పీ చేతుల మీదుగా రివార్డు స్వీకరణ**

**ఆలమూరు డిశంబర్ 30సూర్య న్యూస్ :** ఆలమూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం అశోక్ కుమార్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా క్యాష్ రివార్డును స్వీకరించారు. ఆలమూరు మండల పరిధిలో ఉన్న జాతీయ రహదారిపై ఇటీవల కాలంలో ప్రమాదాల నివారణకు ఆలమూరు ఎస్సై అశోక్



తీసుకున్న చర్యల్లో భాగంగా ప్రమాదాలు భారీగా తగ్గడంతో ఈ రివార్డుకు ఎంపిక చేశారు. అమలాపురంలో ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు చేతుల మీదుగా ఎస్సై అశోక్ కు క్యాస్ట్ రివార్డును అందజేశారు. ప్రమాదాల నివారణకు ఎస్సై అశోక్ తీసుకున్న నిర్ణయాలతో ప్రమాదాలు తగ్గి ఆ మేరకు అవార్డు స్వీకరించిన ఆయనను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.

## స్మశాన వాటికకు స్థలం కేటాయింపు

**గోరంట్ల డిసెంబర్ 30 సూర్య న్యూస్** మండల పరిధిలో గల పుట్టగుండ్లపల్లి దళితుల కాలనీ వాసులకు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై గతంలో గోరంట్ల తహసిల్దార్ కు



స్థలం కేటాయించాలని విన్నతులు అందజేశారు. గోరంట్ల తహసిల్దార్ మారుతి స్పందించి సోమవారం స్మశాన వాటిక స్థలం కేటాయించారు. స్మశాన వాటికకు స్థలం కేటాయించడం పట్ల పిట్ట గుండ్లపల్లి దళిత కాలనీవాసులు కాలనీవాసులు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### శ్వాస కోశ వ్యాధుల నివారించే

## టికాలపై సదస్సు

**హిందూపురం డిసెంబర్ 30సూర్య న్యూస్.** చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య చిన్నపిల్లల్లో శ్వాసకోశ వ్యాధులు కారణాలు నిరోధించే టీకాలు అధునాతన ట్రీట్మెంట్ విధానాలపై పుట్టపర్తిలో శ్రీ సత్య సాయి జనరల్ ఆసుపత్రి సమావేశ మందిరంలో అవగాహన సదస్సు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా.రామచంద్ర రావు ,కోశాధికారి డా.సుప్రవీణ్ పాల్గొన్నారు.బెంగళూరు నుండి డా .జ్ఞానమూర్తి ,డా నిసర్గ ,డా రవిశంకర్ ,హైదరాబాద్ నుండి డా శ్రీకాంత్ ,తిరుపతి నుండి డా శశికుమార్ చర్చా గోష్టిలో వక్తలుగా పాల్గొన్నారు.

## పోలీసుల అప్రజాస్వామ్య చర్యలను నిరసిస్తూ న్యాయవాదుల ఆందోళన

**ప్రధాన రహదారిపై ధర్నా..స్తంభించిన ట్రాఫిక్**

**పత్తికొండ డిసెంబర్ 30 సూర్య న్యూస్** అనంతపురం లో సీనియర్ న్యాయవాది బీవీ శేషాద్రి మృతికి కారకులైన త్రీ టౌన్ సీఐ, పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేసి, వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేష్, సీనియర్ న్యాయవాదులు కారప్ప, మైరాముడు, వెంకట్రాముడు, సత్యనారాయణ, కృష్ణయ్య, మల్లికార్జున, రమేష్ బాబు, నరసింహయ్య, బాలభాష, దామోదరఆచారి డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో న్యాయవాదుల పట్ల పోలీసు అధికారుల అనుచిత ప్రవర్తన, అప్రజాస్వామ్య చర్యలను ఖండిస్తూ కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం పత్తికొండలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి, స్థానిక ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. గంటకు పైగా ధర్నా నిర్వహించడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......అనంతపురం త్రీ టౌన్ పోలీసు అధికారులు సివిల్ వ్యవహారంలో కలుగజేసుకుని, సీనియర్ న్యాయవాది బీవీ శేషాద్రి గారి పట్ల అనుచితంగా ప్రవర్తించి, బెదిరించడంతో ఆందోళనకు గురి



అయిన న్యాయవాది గుండెపోటుతో పోలీసు స్టేషన్ లోనే ప్రాణాలు కోల్పోయారన్నారు. ఘటన తర్వాత కూడా పోలీసు అధికారులు అమానవీయంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా స్వామ్యంలో చట్టాలను అమలు చేయాల్సిన పోలీసులు వాటిని బేఖాతరు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఈ ఘటనకు బాధ్యులు అయిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన సీనియర్ న్యాయవాది బీవీ శేషాద్రి కుటుంబానికి ప్రభుత్వం ?. కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించాల న్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రవి కుమార్, కోశాధికారి రాజశేఖర్, న్యాయ వాదులు పంపాపతి, సోమప్ప, నాగలక్ష్మయ్య, సుధాకృష్ణ, ప్రసాద్ బాబు, మధుబాబు, వెంకటేష్, చిన్న మునెయ్య, లక్ష్మణస్వామి, కారం నాగరాజు, వలిసాహెబ్, హరికృష్ణ, బోయ మధు, నరసింహులు, ఇలియాజ్, ఉప్పర నాగరాజు, దారా పవన్, సాంబశివ, ఉప్పర వీరేష్ పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### లేపాక్షి లో అపరిశుభ్రత తావు లేకుండా...

## చర్యలు తీసుకుంటాం..: చైర్మన్

**హిందూపురం డిసెంబర్ 30సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ లేపాక్షి నంది సమీపంలోని




టూరిజం పోలీస్ స్టేషన్ పరిశుభ్రత చేసి నూతన హంగులతో దేవాలయాన్నితీర్చి దిద్ది ఆలయ సందర్శించే పర్యాటకుల కు ప్రతి ఒక్క పర్యటన భద్రతపై చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ తెలిపారు. సోమవారం సాయంత్రం గ్రామ సర్పంచ్ ఆదినారాయణ లేపాక్షి ఎస్ఐ నరేంద్ర లతో కలిసి టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ని పరిశీలించారు. వెంటనే ఆ ప్రాంతాన్ని అపరిశుభ్రత నుండి పరిశుభ్రపరిచి నూతనంగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా అధికారులతో సంప్రదిస్తామన్నారు. అనంతరం మాట్లాడిన ఎస్ఐ నరేంద్ర ఈ ప్రాంతంపై ఇప్పటికే ప్రత్యేకంగా ఉంచామని నందివిగ్రహం సందర్శించే పర్యటకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. అవసరమైతే ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మరింత సేవలు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు చైర్మన్ రమనంద మాట్లాడుతు లేపాక్షి ఆలయం కు వచ్చే పర్యాటకులకు మరుగుదొడ్లు, స్నానపుగదులు ఏర్పాటు చేసి వారికీ ఇబ్బంది లేకుండా చూస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్యారంగ వ్యవస్థను

## కాపాడుకుందాం

**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు**

**కావలి డిసెంబర్ 30 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావము జరిగి 50సంవత్సరాలు నిండిన సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్




ఆవిర్భావ ప్రదేశం అయిన కాకినాడలో జనవరి నెల 5, 6, 7 మరియు 8వతేదీలలో లో జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( యుటిఎఫ్ ) స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలనే ఉద్దేశ్యంతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మొత్తం ఉపాధ్యాయులను జాగృతం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా మొత్తం చుట్టివచ్చేలా కళాకారులూతో ఏర్పాటు చేసిన కళా జాతాకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( యుటిఎఫ్ )-కావలి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ జరిగిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా యుటిఎఫ్ కార్యదర్శి శ్రీ బెల్లంకొండ మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన కళాజాత కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నవ కోటేశ్వరరావు మాట్లాడుతూ కావలి డివిజన్ లోని ఉపాధ్యాయులకు రాష్ట్ర స్వర్ణోత్సవాలకు స్వాగతం పలుకుతూ రాష్ట్రములోని ఉపాధ్యాయులందరు కలసి కట్టుగా సంఘటితము అయ్యి పోరాటముల ద్వారా అయిన ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి జి.ఓ. నెంబర్ 117 ను వెంటనే రద్దు చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యురాలు శ్రీమతి బీ . శ్రీదేవి, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు ,యూ టీ ఫ్ జిల్లా కార్యదర్శిలు ప్రసాద్, ఎన్ . నాగిరెడ్డి , కావలి డివిజన్ లోని అన్నీ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, ఇతర మండలాల బాధ్యులు, జిల్లా కళాకారుల బృందం సభ్యులు, యూ టీ ఫ్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూ టీ ఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్కీమ్ డైరెక్టర్స్, ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు .కలిగిరి మండలమ్ క్యూ డబ్ల్యు క్యూ టి ఎఫ్ జిల్లా కౌన్సిలర్ గాదిరెడ్డి మురళీ కృష్ణ తరితరులు పాల్గొన్నారు.

### రాజమండ్రి పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం కార్యక్రమంలో

## 22 అర్జీల స్వీకరణ

**నిర్ధేశించిన సమయంలో చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ డి.నరసింహా కిషోర్**



**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 30 సూర్య న్యూస్:-** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్)



కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. "పి.జి.ఆర్.ఎస్" లో కార్యక్రమానికి 22 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(ఎడ్మిన్) ఎన్. బి. ఎం. మురళీకృష్ణ ఇన్స్పెక్టర్( ఎస్ బి) శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్( డి సి ఆర్ బి) పవన్ కుమార్ రెడ్డి ,ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### నంద్యాల శ్రీచైతన్య స్కూల్ మూడవ బ్రాంచ్ నందు,

## ఘనంగా బేటి సమన్ రెస్పెక్ట్ ద గర్ల్స్ కార్యక్రమం

**నంద్యాల టౌన్ డిసెంబర్ 30సూర్య న్యూస్ :** నంద్యాల ఎన్జీవోస్ కాలనీలోని, శ్రీచైతన్య స్కూల్ మూడవ









బ్రాంచ్ నందు, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా " బేటి సమన్ రెస్పెక్ట్ ద గర్ల్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి తాలూకా ఎస్ఐ ధనమ్మ పాల్గొని బేటి సమాన్ అనగా ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలని, ఆడపిల్లలు మన కుటుంబానికి సమాజానికి, గుండె చప్పుడు లాంటివారని, ఒక అమ్మగా నాయకురాలిగా వారిని శక్తివంతం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం తాలూకా ఎస్ఐ ధనమ్మ ని శాలువా పూలదండతో సత్కరించడం జరిగినది. అనంతరం శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మౌలాభి మాట్లాడుతూ అమ్మాయిలు విత్తనం వంటి వారిని, ప్రేమతో అవకాశాలతో పెంచితే అందరికీ నీడను అందించే శక్తివంతమైన వృక్షాలుగా పెరుగుతారు అని తెలుపుతూ సమాజంలో బాలికలను బాలురతో సమానంగా చూడాలని తెలిపారు. అనంతరం ఎన్జీవోస్ కాలనీలోని శ్రీచైతన్య మూడో బ్రాంచ్ నుండి గవర్నమెంట్ ఆసుపత్రి కూడలి వరకు లాయర్ పోలీస్ వేషధారణలో ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా ఏర్పడి, బాల బాలికలు సమానమని, కాబట్టి బాలికలను బాలుడుతో సమానంగా చూడాలని నినాదించారు. ఏజీఎం సురేష్, ఆర్ఐ కోటయ్య చౌదరి, ప్రిన్సిపల్ మౌలాభి, డీన్ షాలు, క్యాంపస్ ఇంచార్జ్ రాఘవేంద్ర, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గంజాయి వేటలో...

## అశ్వాపురం పోలీసులు, డాగ్ స్క్వాడ్ రీనా తో తనిఖీలు

**అశ్వాపురం డిసెంబర్ 30సూర్య న్యూస్ :** గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా సోమవారం అశ్వాపురం మండలంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ రేనా తో పోలీసులు



ఆకస్మికంగా స్వాధాలు చేపట్టారు. మండలంలో గంజాయి సప్లై చేస్తున్నారు అని సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు సిఐ అశోక్ రెడ్డి తెలిపారు. సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో అనుమానిత గంజాయి సేవించే వ్యక్తుల ఇండ్లను గంజాయి దాస్ పెట్టేందుకు పొదలను, ఖాళీ స్థలాలను నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ రేనాతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని,, ప్రజలప్రాణాలకు హాని చేసే గంజాయి లాంటి మత్తు పదార్థాలు నిర్మించడంలో ప్రజలు యువత కీలకపాత్ర పోషించాలనికోరినారు.

## సందర్శించిన విశాఖపట్నం విద్యార్థులు

**ఇంటర్ డిస్టిక్ యూత్ ఎక్స్చేంజ్ వికసిత మరియు సంస్కృతి స్వచ్ఛంద సేవ సంస్థలు**



**ప్రొద్దుటూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్** స్థానిక వికసిత, సంస్కృతి స్వచ్ఛంద సేవ సంస్థలను సందర్శించిన విశాఖ విద్యార్థులు ఇంటర్ డిస్టిక్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం భాగంగా పొద్దుటూరులో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు చేసే వివిధ కార్యక్రమలు మహిళలకు ఉచిత మగ్గం వర్క్, మరియు టైలరింగ్ , వంటి సేవా కార్యక్రమాలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రు యువ కేంద్ర జిల్లా యు అధికారి మణికంఠ , వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి దేవికా లక్ష్మి దేవి బారతి డ్యాన్సర్ మహి శూలం శివ ప్రసాద్ యాదవ్ విద్యార్థులు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఇంపాక్ట్ ట్రైనర్లకు సర్టిఫికేట్ అందజేత

**పత్తికొండ డిసెంబర్ 30 సూర్య న్యూస్** కర్నూలు నగరంలోనే ఆంధ్రప్రదేశ్ టూరిజం హరిత హొటల్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఆశీస్సులతో




ట్రెయిన్ ది ట్రైనర్ వర్క్ షాప్ నిర్మించారు,దాదాపు 35 మందికి ట్రైనర్స్ కు రెండు రోజులపాటు శిక్షణ నెల రోజులుపాటు జూమ్ లో ట్రైనింగు ఇచ్చారు ఈ వర్క్ షాప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కే.మల్లికార్జున,కే, విష్ణువర్ధన్, కే.రమేష్,లకు ఐసిఐ సర్టిఫికెట్ను వినియోగదారుల ఫోరం కమిషన్ చైర్మెన్ జిల్లా జడ్జి కర్ణం కిషోర్ కుమార్ చేతుల మీదుగా ఆదివారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ రవీంద్ర,ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ రామచంద్రుడు,నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాధవి,రీజినల్ సెక్రెటరీ మహేంద్ర కోటకొండ,ఆఫ్ లైన్ ప్రోగ్రామ్ ఇన్చార్జి షేక్ పర్వీష్,మెంటర్ దామోదర్,తదితరులు పాల్గొన్నారు.

## దశ దిశ ఖర్మలకు సిపిఎం పార్టీ ఆర్థిక సహాయం



**అశ్వాపురం డిసెంబర్ 30 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మొండికుంట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకు రాలు కామ్రేడ్ కొట్టే పిచ్చమ్మ దశ దిశ కర్మలకు మొండికుంట, మల్లెలమడుగు, రామచంద్రపురం గ్రామాలకు చెందిన సిపిఎం పార్టీ నాయకులు 8500 రూపాయలు పార్టీ సీనియర్ నాయకులు సర్గం బాల నరసయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పినికేసి సుధాకర్ రెడ్డి, ఆవుల సుధాకర్, మంగి వెంకటరమణ, సింగం సత్యనారాయణ, గొడుగు ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి ఆచూకీ కనిపెట్టండి

**జిల్లా ఎస్పీ రత్నకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**

**ఎస్పీతో మర్యాదపూర్వక భేటి**

**కూటమి ప్రభుత్వం వచ్చాక శాంతి భద్రతలు గాడిన పడ్డాయన్న సునీత**

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్ 30 సూర్య న్యూస్** నాలుగు రోజుల క్రితం ధర్మవరం నుంచి మచిలీపట్నం రైలులో ప్రయాణించి కనిపించకుండా పోయిన ఇంటర్ విద్యార్థి మనోజ్ కుమార్



ఆచుకీ కొనుగొనాలని జిల్లా ఎస్పీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ రత్నతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజ కవర్గంలో శాంతి భద్రతలపై ఇరువురు చర్చించారు. ఈనెల 26న రామగిరి మండలం కుంటిమద్ది పంచాయతీలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన 17ఏళ్ల మనోజ్ కుమార్ కనిపించకుండా పోయిన అంశం గురించి చర్చించారు. విజయవాడ కేమ్ బ్రిడ్జి కళాశాలలో చదువుతున్న మనోజ్ కుమార్ ఈనెల 26న ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే రైలులో బంధువులతో కలిసి బయలుదేరాడని. బంధువులు గుంటూరు రైల్వే స్టేషన్ లో రైలు నుంచి దిగగా విజయవాడ జంక్షన్ లో దిగాల్సిన మనోజ్ ఆచూకీ లేకుండా పోయాడన్నారు. ఈ ఘటనపై విజయవాడ సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఇప్పటి వరకు బాలునికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేదన్నారు. ఈ సంఘటనను సీరియస్ గా తీసుకుని బాలుడు ఆచుకీ కనుగొనాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. గతంలో ఉన్న కక్ష సాధింపులు ఇప్పుడు ఎక్కడాలేవన్నారు. చట్టం ముందు అంతా సమానమేనని..పోలీసులకు తాము పూర్తిగా సహకరిస్తున్నామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

### 48 వ డివిజన్ లో వై సి పి కార్యకర్త గుణపాటి పద్మ కుటుంబ సభ్యులను

## పరామర్శించిన.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్** నెల్లూరు 48 వ డివిజన్ లో ఇటీవల మృతి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త గుణపాటి పద్మ నివాసానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వెళ్లి పద్మ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించి.. వారికి ధైర్యం చెప్పారు. పద్మ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పద్మ కుటుంబం కు ప్రభుత్వం తరపున అందాల్సిన వాటిపై కూడా కృషి చేస్తామని చెప్పారు.



# 55 సంవత్సరాలుగా ఉద్యమ పోరాటం

### భారత విద్యార్థి ఫెడరేషన్

**పొద్దుటూరు డిసెంబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మాజీ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ నాయకులు డేవిడ్ రాజ్,జిల్లా అధ్యక్షుడు రాహుల్,జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎద్దు,రాహుల్ మాట్లాడుతూ. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 సంవత్సరంలో కేరళ రాష్ట్రం రాజధాని త్రిపువంతపురంలో భగత్ సింగ్,అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, లక్ష్యంగా పెట్టుకొని అందరికీ విద్య ఉపాధి కల్పించాలని అధ్యయనం! పోరాటం!! అనే నినాదాలతో విద్యార్థులను చైతన్య పరుస్తూ చదువులలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది, ముఖ్యంగా ప్రస్తుత కాలంలో దేశంలో, రాష్ట్రంలో విద్య హక్కులను కాలరాసే విధంగా రాజకీయ పరిణామాలు వస్తున్నాయి, దేశంలో ఉన్న కూటమి




ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకొని వచ్చింది, దాని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతోంది, అలాగే జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు మెంబర్స్మెంటు వర్తించే విధంగా చేయాలని, అలాగే రాష్ట్రం పెండింగ్ లో ఉన్న 3480 కోట్ల వసతి దీవెన, విద్యాదీవెన,బకాయిలు విడుదల చేయాలని,కేజీ నుండి పీజీ వరకు రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాడుతా ఉంది, కడప జిల్లాలో అనేక విద్యారంగ సమస్యలపై బైక్ జాత, సైకిల్ యాత్ర వంటి నిర్వహించిన 7 నియోజకవర్గాలలో ఉన్న వేలాది మంది విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూ వాళ్ళ సమస్యల పరిష్కారం కై కృషి చేస్తుంది, రాబోవు రోజుల్లో ఎస్ఎఫ్ఐ సంఘం బలపడే విధంగా పోరాడతామని, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో నవీన్,రాము, భాష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 31 డిసెంబర్, 2024

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎఫ్ఆర్ విద్యార్థులు

**దేవనకొండ డిసెంబర్ 30 సూర్య న్యూస్** రాష్ట్రస్థాయి పోటీలకు ఎఫ్ఆర్ స్కూల్ విద్యార్థులు అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు



ఉచ్చేరప్ప,కరస్పాండెంట్ రఘునాథ్ తెలిపారు. ఆదోని పట్టణంలో జరిగిన అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లోఎఫ్ఆర్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు చెప్పారు. గెలుపొందిన వారిలో సీనియర్ విద్యార్థులు 8వ తరగతి రూప, ఎనిమిదో తరగతి,జూనియర్ స్థాయిలో ప్రశాంత్ ఐదవ తరగతి విద్యార్థులు మొదటి ద్వితీయ స్థానాల్లో గెలుపొందినట్లు వారు తెలిపారు.వీరు జనవరి 9వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీదేవి,వసంత, రవీంద్ర,రంగస్వామి, షబానా, శ్రావణి, హేమలత,ఉష తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రీరామదాసు పేపరు బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నల్లమిల్లి

## లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ కి అందజేత

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 30 సూర్య న్యూస్:** కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దివ్యంగులకు చేయూత నివ్వడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జేగురుపాడు శ్రీరామదాసు పేపరు బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నల్లమిల్లి లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ కి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి, ప్రతి ఒక్కరు తమ వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలలో, వితరణ అందించే ప్రయత్నం లో స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. ఇప్పటికే జిల్లాలో సామాజిక బాధ్యత కార్యక్రమాల కింద మానవతా విలువలకు కట్టుబడి ముందుకు రావాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగిందన్నారు. అదే క్రమంలో తూర్పు గోదావరి జిల్లాలో దివ్యాంగులకి చేయూత నిస్తున్న వివిధ సంస్థలకు, వసతి గృహాలలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా దుప్పట్లు, పరుపులు, తలగడలు, బెడ్ మ్యాట్స్ అందజేసేందుకు తమ వంతు సహాయంగా లక్ష రూపాయల చెక్కును చేసిన శ్రీనివాస్ ను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు పేపరు బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నల్లమిల్లి, జిల్లా ప్రణాళిక అధికారి ఎల్ అప్పల కొండ పాల్గొన్నారు.

### రాజమండ్రి లో పార్కులను

## సక్రమంగా నిర్వహించాలి

**నల్లా ఛానెల్ కన్వెయిర్ బెల్ట్ లను వెంటనే మార్పు చేయాలి: కేతన్ గార్గ్, కమిషనర్**





**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 30 సూర్య న్యూస్:** నగరంలోని పార్కులను ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా తీర్చిదిద్దాలని కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశించారు. అలాగే ఎన్.ఆర్.సి.పి. పంపింగ్ స్టేషన్ వద్ద గల కన్వెయిర్ బిల్టులను వెంటనే మార్పు చేయాలని ఆదేశాలు జారీ చేసారు. తేదీ.30, సాయంత్రం ఎన్.ఆర్.సి.పి. పంపింగ్ స్టేషను వద్ద గల డ్రైన్లలో నుండి చెత్తను పైకి తీసుకొస్తున్న కన్వెయిర్ బెల్టులను వెంటనే మార్పుచేయాలని కన్వెయిర్ బెల్టుల యొక్క పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. తదుపరి 10వ వార్డులోని సాయినగర్ మరియు 17వ వార్డులోని సాయికృష్ణ నగర్ పార్కులను సందర్శించి వాకింగ్ చేస్తున్న వారితో సంభాషించారు. పార్కు నిర్వహణతో పాటు, స్థానిక సమస్యలను వారినడిగి తెలుసుకున్నారు. వాకింగ్ ట్రాకును సరిచేయాలని, జిమ్ ఎక్విప్మెంటుకు రిపేరు వెంటనే చేయాలన్నారు. త్రాగునీరు, చిన్నపిల్లల ఆడుకునే పరికరాలు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. సాయినగర్ పార్కులో కూడా వాకింగ్ ట్రాకును పరిచేయాలని మొక్కలు పెంచాలని ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటుకు అంచనాలు తయారుచేయాలని ఆదేశించారు. పార్కులోని మరియు పార్కు బయట లైటింగ్ ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మదర్సా ఆలీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రీటా, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విరూపాక్షరావు, యింజనీరింగ్ సిబ్బంది, ఎమినిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## రేవ్ పార్టీ కలకలం పోలీసుల అదుపులో 5గురు యువతులు,13మంది పురుషులు

**బూరుగుపూడిలోని ఒక ఫంక్షన్ హాలులో పోలీసు ప్రత్యేక బృందాలతో రైడ్**

**తూర్పుగోదావరి/ కోరుకొండ డిసెంబర్ 30 సూర్య న్యూస్:** కోరుకొండ పోలీసు స్టేషను పరిధి బూరుగుపూడి గ్రామంలోని నాగసాయి ఫంక్షన్ హాలులో రేవ్ పార్టీ నిర్వహిస్తున్న సంగతి అత్యంత








విశ్వసనీయ వర్గాల ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందింది. దీంతో తెల్లవారు జామున ప్రత్యేక బృందాలతో రైడ్ చేసి..అయిదుగురు యువతులను, మరో పదమూడు మందిని అదుపులోనికి తీసుకున్నారు. ఓ ఫర్టిలైజర్స్ కంపెనీ ఈవెంట్ ఏర్పాటు చేసింది. ఆ కంపెనీయే రేవ్ పార్టీని ఏర్పాటు చేసినట్టు సమాచారం. పట్టుబడిన వారందరూ ఫర్టిలైజర్స్ కంపెనీ ఏజెంట్లుగా సమాచారం. కాగా పట్టుబడిన మహిళలు గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి వచ్చినట్లు చెబుతున్నారు. పట్టుబడిన యువకులు మాత్రం రాజమండ్రికి చెందిన వారిగా గుర్తింపు. ఇదిలా ఉండగా.. ఫంక్షన్ హాలు యజమాని పరారీలో ఉండగా, యజమాని కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.

**రూ.61వేల నగదు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం: సీఐ**

రేవ్ పార్టీపై సీఐ సత్యకిశోర్ మాట్లాడుతూ.. రూ.61 వేల నగదు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. బూరుగుపూడి నాగసాయి ఫంక్షన్ హాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోదాలు నిర్వహించామని చెప్పారు. రేవ్ పార్టీకి సిద్ధమైన 5గురు యువతులు,13 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఫెర్టిలైజర్స్ ఏజెంట్స్ కి రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు నిర్ధారణ అయిందన్నారు. నూతన సంవత్సర వేడుకలకు, ఈ రేవ్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్స్ ఏజెంట్ గోపాలకృష్ణ ఫంక్షన్ హాల్ యజమాని సత్తి రాంరెడ్డి ద్వారా రూ.18 వేలకు ఫంక్షన్ హాల్ బుకింగ్ చేసుకున్నారని సీఐ తెలిపారు. సంఘటనా స్థలంలో మద్యం బాటిల్స్, సౌండ్ సిస్టం, టేబుల్స్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఫంక్షన్ హాల్ యాజమాన్యం ద్వారానే యువతులు కూడా అందుబాటులో ఉండటంతో ఫంక్షన్ హాల్ లో రేవ్ పార్టీ నిర్వహించారని, ఫంక్షన్ హాల్ హాల్ యజమాని పరారీలో ఉన్నట్టు తెలిపారు. రూ. 61 వేల నగదు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామని సీఐ సత్యకిశోర్ తెలిపారు.

### కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పదవికి...

# రాజీనామా చేయాలి :సిపిఎం

**హిందూపురం డిసెంబర్ 30సూర్య న్యూస్ :** కేంద్ర హోమ్ మంత్రి అమిషా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరుతూ పిలుపులో భాగంగా సోమవారం హిందూపురంలోని అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ మరియు సద్దాం సర్కిల్ అలాగే ఎన్టీఆర్ సర్కిల్ మీద ర్యాలీగా వచ్చి అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులైన జడ్పీ శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ. కేంద్ర హోం మంత్రి అమిత్ షా. సాక్షాత్తు రాజ్యసభలో. బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరు ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత. వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తం మౌతున్నది. 75 ఏళ్ల. భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు. చేయడం దారుణమని. ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుండి వైదొలగాలని విపక్షాలన్నీ డిమాండ్ చేస్తున్నాయి. అని పార్లమెంట్ బయట పెద్ద ఎత్తున విపక్షాలు నిరసన వ్యక్తం చేసిన ఇప్పటికి కూడా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పకపోవడం ఆయన అహంకారపూరిత వైఖరి తెలియజేస్తున్నది పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్ ఉద్దేశించి. అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనటం ఫ్యాషన్ అయిపోయింది. అదేదో వందసార్లు భగవంతుని పేరు ఉచ్చరించిన. స్వర్గ లోకంలో స్థానం దొరుకుతుంది. అంటూ




అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ తన మనువాద ధోరణిని బయట పెట్టుకున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్చరించటమే నేరమన్నట్టుగా. అసహనం ప్రదర్శించి బిజెపి అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పా కైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకుని సభను క్షమాపణ కోరాల్సి ఉంది. ఆ పని చేకపోగా అన్ని సందర్భాల్లో గానే. ఈసారి కూడా విపక్షాలపై విరుచుగా పడి తన మాట్లాడిన మాటలను సమర్థించుకున్నాడు. అమిత్ షా. అక్కాసు. వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం. అను వణుకునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తి కరణి. అది తెలిసిపోయింది అవకాశం ఇచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకోవడం చాలా మంది కాషాయ దళ నాయకులకు అలవాటైపోయింది గత లోక్ సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బిజెపి నాయకులు ప్రకటించిన విషయం దేశ ప్రజలందరికీ తెలుసు అంబేద్కర్ బతికుండగా మాట్లాడుతూ మన స్మృతి అత్యంత దుర్మార్గ మైనదని ఈ దేశానికి అది ఏమాత్రం పనికి రాదని అంబేద్కర్ స్వయంగా దానిని దగ్ధం చేశారు అని ఈ సందర్భంగా గుర్తు చేయడం కావున హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు పై వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలి లేదంటే. అన్ని పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం ఇస్తామని హెచ్చరిస్తు న్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ నాయకులు విఆర్ రాము రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబా వలి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ ఆటో యూనియన్ నాయకులు హనుమంతు,గురు, గంగాధర, హరి,అంజి గుడిసెల నాయకులు రమణ, నారాయణప్ప, నాజియా, రెడ్డమ్మ, ఈ కార్యక్రమంలో 200 మంది పాల్గొన్నారు.

### నూతన సంవత్సర వేడుకలలో ఎవరైనా

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**గుంతకల్లు వన్ టౌన్ సీఐ బి.మనోహర్**

**గుంతకల్లు డిసెంబర్ 30 సూర్య న్యూస్ : –** పట్టణ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిబంధనల మేరకే నిర్వహించుకోవాలనీ ఒకటవ పట్టణ సిఐ బి.మనోహర్



తెలియజేశారు.బహిరంగ ప్రదేశాల్లో కేక్ కట్ చేయడం , బాణసంచా పేల్చడం, గుంపులు గుంపులుగా చేరి అల్లర్లు చేయడం వంటి వాటికి అనుమతులు లేవని అన్నారు. ఏవైనా సాంప్రదాయ కార్యక్రమాలకు మాత్రమే ముందుగా నే అనుమతి తీసుకోవాలన్నారు. మద్యం దుకాణాలు, బార్‌లు, రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి సంబరాలు చేసుకోవడం, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసేసి నడపడంపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలియజేశారు. గుంతకల్లు పట్టణ ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించి ఎలాంటి అనివార్య సంఘటనలు జరగకుండా సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు.

### తెలుగుదేశం పార్టీ లో యువతకు..

## అవకాశం కల్పించాలి



**ఆలూరు డిసెంబర్ 30సూర్య న్యూస్ :** ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్సీ జనరల్ అయ్యే అయినందున తెలుగు దేశం పార్టీ యువతకు అవకాశం కల్పించాలని. దళితులకు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఒక్కసారి కూడ రిజర్వేషన్ కాలేదని ఇప్పుడు అవకాశం వచ్చిందని ఆలూరు లో ఒక్కసారి యువతకు మార్కెట్ యార్డ్ చైర్మన్ అయ్యే అవకాశం ఇవ్వాలని పార్టీకోసం పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు రాత్రి అనగా పగలు అనగా పార్టీ కోసం కష్టపడ్డారని ఒక్కసారి యువతకు అవకాశం కల్పించలని ఆలూరు టౌన్ ఐ టిడిపి యువ నాయకుడు బెట్టింగ్ రాజు తెలుగు దేశం పార్టీ అధిష్టానాన్ని కోరారు.

### నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా

## జరుపుకుందాం


**: సీఐ వంశీనాథ్**

**దేవనకొండ డిసెంబర్30 సూర్యన్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను నిబంధనలు పాటిస్తూప్రశాంతంగాజరుపుకోవాలని దేవనకొండ సీఐ.వంశీనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేవు.అతి వేగంగా,అజాగ్రత్తగా వాహనాలు నడపడంతోబాటు వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ ,మద్యం సేవించి వాహనములు నడపడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. ప్రధాన రహదారులు, గ్రామాల్లో సిసి రోడ్లపై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నామని అన్నారు.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.అలాగే మద్యం సేవించి వాహనములు నడిపినా,ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దాలతో హెూరేత్తి%శీ%చడం చేసినా అతి వేగంతో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం చేసినా చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంది,సూచనలను పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదాలకు లోను కాకుండా జరుపుకోవాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

### గ్రామంలో ఎస్టీ లే లేనప్పుడు రోస్టర్

## ఎలా ఇస్తారు..దళితులు

**ఆర్డీవో భరత్ నాయక్ కు వినతిపత్రం ఇచ్చిన ఎం.కొట్టాల గ్రామస్థులు**



**పత్తికొండ డిసెంబర్ 30 సూర్య న్యూస్** డివిజన్ పరిధిలోని ఆలూరు మండలం ఎం.కొట్టాల గ్రామంలో ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ లో రేషన్ షాప్ నెంబర్ 1325025 కు రోస్టర్ ను ఎస్సీగా మార్పు చేయాలని కోరుతూ సోమవారం పత్తికొండ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో భరత్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు.ఆనంతరం ఎం.కొట్టా ల గ్రామానికి చెందిన నిరుద్యోగులు రామాంజనేయులు.రాజు మాట్లాడుతూ మా గ్రామంలో ఎస్సీ,బీసీ వర్గాల జనాభా మాత్రమే ఉన్నారని అలాంటప్పుడు ఎస్టీ కు ఎలా రిజర్వు చేస్తారనీ ప్రశ్నించారు..డిగ్రీ పీజీ లు చదువుకొన్న తమకు రేషన్ షాప్ ఎస్టీ కు రిజర్వు కావడం వల్ల తీవ్ర అన్యాయానికి గురి ఆయమన్నారు.ప్రభుత్వం మరో సారి పునరాలోచించి రోస్టర్ నుందు ఎస్సీ రిజర్వ్ గా మార్పు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దాసప్ప,ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

### లేని కులాలకు సర్టిఫికెట్లు ఇవ్వడం

## దళితులను మోసం చేసినట్లే

**మాల మహానాడు జేపీసీ కమిటీ**

**పెద్దకడబూర్ డిసెంబర్ 30 సూర్య న్యూస్** రాష్ట్రంలో వర్గీకరణ విషయంలో అవకతవకులు జరుగుతాయన్నాయని తెలిసిన. మాల మహానాడు జేపీసీ కమిటీ సోమవారం రోజున మండల






తహసిల్దార్ శ్రీనాథ్ కి మెమోరం ఇవ్వడం జరిగింద ని. వారు మాట్లాడుతూ. షెడ్యూల్ కులాల జాబితాలో వరుస సంఖ్య 31 లో పేర్కొన్న మాదాసి,మాదారి, కురువ రాష్ట్రంలో లేరని. ఎస్సీ ఉప కులాల పై నియమించిన ఏక సభ్య కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. కెపి శర్మ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి. 17/06/2020 నా సమర్పించినప్పటికీ పాలకులు 2022లో మాదాసి, మాదారి, కురువలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని. టిఓ ఎంపీ నెంబర్ 53ను జారీ చేయడం. ఎస్సీ 59 ఉపకులాలను మోసం చేయడం గానే. ఆంధ్రప్రదేశ్ దళిత సంఘం భావిస్తుందని అన్నారు. మాదాసి, మాదారి, కురువ పేరుతో కర్నూలు జిల్లాలో (బిసిబి) జాబితాలో వరుస సంఖ్య 11 నందున ఉన్న కురువలు అక్రమంగా ఎస్సి కుల ధ్రువీకరణ పత్రం పొందడం సరికాదన్నారు. రాయలసీమలో షెడ్యూల్ కులాల జాబితాలో వరుస సంఖ్య 9 లో బేడ,బుడగ జంగాలకు, మరియు వరుస సంఖ్య 36 లో ఉన్న మాల దాసరి వారికి కుల ధ్రువీకరణ పత్రం తాసిల్దార్ ఇవ్వడం లేదని. కానీ రాష్ట్రంలో లేని కులాలకి ఆ పేరుతో (బీసీ బీ) లో ఉన్న కురువలక ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం. అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారన్నారు. మాదాసి, మాదారి, కురువల జీవన విధానం కుల వృత్తి (బీసీ బీ)లో ఉన్న కురువలు కులవృత్తి గొర్రెల పెంపకం ఆచార వ్యవహారాలు దగ్గరగా ఉండడంతో మేము మదాసి కురువలమని నమ్మ పలుకుతూ ఎస్సీ ఎ జాబితాలో చొరబడడం జరుగుతుందని అన్నారు. మాల మాదిగల తో పాటు మాదాసి, మాదారి, కురువలను పేర్కొనడం పట్ల ఎస్సీ ఉప కులాలకు అన్యాయం చేయడమే.అని మన జేపీసీ కమిటీ అన్నారు. ఈ కార్యక్రమంలో డి చంద్రయ్య, టి.అంజనేయ, డి శ్రీనివాసులు, వెంకటేష్, చిన్న ఆంజనేయ, టి నాగరాజు, హుస్సేన్ అప్ప, మునేప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి: డిసిసి అధ్యక్షుడు

**హిందూపురం డిసెంబర్ 30 సూర్య న్యూస్** కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ యని భారతదేశ ప్రజలకు ఎన్నో విధాల సేవదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అంటువంటి జాతీయ పార్టీలో మనందరం ఉండడం మన అదృష్టమని డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా అన్నారు.కదిరి పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ భవనంలో సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నిరంతరం కష్టపడి కాంగ్రెస్ పార్టీ బలపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యకర్తలు ఐక్యతగా వుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సమైక్యంగా కృషి చేయాలన్నారు.మండల, పట్టణ కన్వీనర్లు , ఇన్చార్జీల పదవులు ఇవ్వబోతున్న సందర్భంలో



ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలని సూచించారు. వారి పనితీరును ఆధారంగా పదవులు రాబోతున్నాయని తెలిపారు. ఇదే సందర్భంలో జిల్లా ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు. జనవరి 2 న మాజీ ప్రధానమంత్రికి సంతాప సభ అదే విధంగా హిందూపురంలో డిసిసి అధ్యక్షులు ఆద్వర్యంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనవరి 2 న సాయంత్రం 4 గంటలకు దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కి సంతాప సభ కార్యక్రమానికి హిందూ పురం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.